వచ్చే ఏడాదికి అన్ని గ్రామాలకు శతశాతం సిసి రోడ్లు



8లో
జిల్లా కలెక్టర్ వివేక్‌యాదవ్

మనం ఉత్తరాంధ్ర

ఆదివారం | 7 | జనవరి | 2018 | పేజీలు :12






'స్థానిక' పోరుకు రంగం సిద్ధం

- గ్రామ పంచాయితీ ఎన్నికల ప్రక్రియపై ఈసీ ఆదేశాలు
- సిద్ధంగా ఉండాలంటూ అధికారులకు సూచనలు
- సార్వత్రిక ఎన్నికల్లో ఇవే కీలకం

మనం ప్రతినిధిరాజాం : గ్రామ పంచాయితీ ఎన్నికలు షెడ్యూల్ ప్రకారం జరిగే అవకాశాలు లేవని ,2018 ఆగష్టు 1 తేదీతో ముగియనున్న గ్రామ పంచాయితీ సర్పంచ్‌ల పదవీ కాలం తరువాత ప్రత్యేక అదికారులను నియమించబోతున్నారంటూ స్వయానా మంత్రులే ఒక వైపు ప్రకటిస్తుంటే మరో వైపు ఎన్నికలు నిర్వహించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతూనే ఉంది.జనవరి 1వ తేదీ నాటికి రెవిన్యూ శాఖ నుండి ఓటర్ల జాబితా సేకరించాల్సిందిగా జిల్లా పంచాయితీ అదికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి.తాజాగా పోలింగ్‌కు అనువుగా పంచాయితీల విభజన చేసి పంపించాల్సిందిగా ఎన్నికల మార్గదర్శకాలను నిర్ధేశించింది.జిల్లా కలెక్టర్ ఎన్నికల అదికారిగా వ్యవహరించనున్న ఈ ప్రక్రియలో జాయింట్ కలెక్టర్, జడ్పీ సిఇఓ,డిపివో అదనపు ఎన్నికల అధికారులుగా వ్యవహరిస్తారు. ఆర్డీవోలు,సబ్‌కలెక్టర్‌లు డెప్యూటీ ఎన్నికల అదికారులుగా వ్యవహరించనున్నారు. తహాశీల్దార్లు, ఎంపిడీవోలు కూడా డిప్యూటీ ఎన్నికల అదికారులుగా తమకు కేటాయించిన ఎన్నికల విదులను నిర్వహించనున్నారు. ఇప్పటికే మండలాలు, పంచాయితీలలో ఈ చర్చ ప్రారంభం అయ్యింది.జిల్లాలో 1110 పంచాయితీలు,12028 వార్డులు ఉన్నాయి.వీటిలో 2013 ఆగష్టులో జరిగిన పంచాయితీ ఎన్నికల్లో దాదాపుగా వీటన్నింటిలోనూ అదికారులు ఎన్నికలు నిర్వహించారు.2018 ఆగష్టుతో పంచాయితీ సర్పంచ్‌ల పదవీ కాలం పూర్తి కానుంది.పంచాయితీ రాజ్ చట్టం1994 ప్రకారం జిల్లా కలెక్టర్ విలీన ప్రక్రియను మొదలు పెట్టాల్సి ఉంది.తొలత పంచాయితీల వారిగా వాటర్ల జాబితా తయారు కానుంది.అనంతరం పోలింగ్ కేంద్రాలను గుర్తిస్తారు.అనంతరం వార్డులు విభజన,రిజర్వేషన్ ప్రక్రియ ఖరారు చేస్తారు.ఎన్నికల నిర్వహణకు సంబందించి గడువులోపు.. **మిగతా 2వ పేజీలో**



- గణనీయంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు
- గజగజా వణికిస్తున్న చలిగాలులు
- ఉక్కిరి బిక్కిరవుతున్న వృద్దులు, చిన్నారులు

ఫేస్‌బుక్ ప్రియుడు పరార్.. ప్రియురాలు పోలీసులకు ఫిర్యాదు



గాజువాకః మనం న్యూస్ : యువత పెడదారి పడుతుందనడానికి ఈమద్యకాంలో జరుగుతున్న గాలి ప్రేమలు, అవి పతాపం చలౌతున్న విదానాలే ఉదాహరణగా చెప్పవచ్చు. మారుతున్న టెక్నాలజీని పెడదారిన వాడుతూ కష్టాల కొలిమిలో యువత చిక్కుకుంటున్నారు. .. **మిగతా 2వ పేజీలో**

అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు



సాంకేతికత వినియోగంలో

రవాణాశాఖ అగ్రస్థానం



కొత్తగా ఎస్ఎఎస్ సాఫ్ట్‌వేర్

పెండింగ్ దరఖాస్తులకు మోక్షం

సమర్ధఅధికారిగా గుర్తింపుపొందిన డిటిసి వెంకటేశ్వరావు

విశాఖపట్నం, మనంన్యూస్ : నగరంలోని ఉపరవాణా కమీషనరు కార్యాలయంలో సాంకేతికతను సద్వినియోగంచేసుకుంటూకొొంతపుంతలు తొక్కుతుంది. ప్రదానంగా వాహనదారులు త్వరితగతిన సేవలు అందించాలనే సంకల్పంతో రోజురోజు సరికొత్త టెక్నాలజీని వినియోగించుకోవడం ఈకార్యాలయం ప్రత్యేకత. సమర్దఅధికారిగా గుర్తింపుపొందిన డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమీషనర్ ఎస్.వెంకటేశ్వరరావు ఇప్పటికే అనేక కార్యక్రమాల్ని ఈకార్యాలయంలో ప్రవేశపెట్టారు.ఆయన బాద్యతలు చేపట్టిన తరువాత కార్యాయంలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. దళారీ వ్యవస్థకు అడ్డుకట్ట వేయడంతోపాటు, మాముళ్ళకు అలవాటు పడ్డ సిబ్బందిని దారికితీసు కువచ్చారు. దీంతో వాహనదారులకు డబ్బు, సమయం ఆదాఅవుతుంది. రవాణాశాఖలో కొత్తగా ఎస్ఎఎస్ సాఫ్ట్‌వేరును రూపొందించారు. ఇదిత్వరలో అందుబా టులోకి రానుంది.వాహనదారులు తమ దరఖాస్తు పరిస్థితిని దీని ద్వారా తెలుసుకొనే అవకాశం వుంది. పెండింగ్ దరఖాస్తులు.. **మిగతా 2వ పేజీలో**

'స్థానిక' పోరుకు రంగం సిద్ధం

మొదటి పేజీ తరువాయి : ఎన్నికలకు సంబందించి సర్వం సిద్ధం చేసేందుకు అదికార యంత్రాంగం కూడా సంసిద్ధం అవుతుంది.ముందు ఎన్నికల ప్రక్రియ ముగిసిన తరువాత ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయనుంది.ఇదిలా ఉండగా ఇప్పటి నుండే గ్రామ పంచాయితీల్లో ఏ పంచాయితీ ఏ రిజర్వేషన్ కేటగిరీ క్రిందకు వస్తుంది ? ఎన్నికల బరిలో నిలబడేది ఎవరు? వారు అధికార,ప్రధాన ప్రతిపక్ష మద్దతుదారులుగా ఉండనున్నారా?లేక తటస్థంగా ఉంటారా?అనే విషయంలో ఇప్పటి నుండే చర్చ ప్రారంభం అయ్యింది.ఎన్నికల రిజర్వేషన్ అంశంలో గత పంచాయితీ ఎన్నికల్లో ఒక కేటగిరీ క్రిందకి వచ్చిన పంచాయితీ సర్పంచ్ స్థానం ఈ సారి రోష్టర్‌లో మరో కేటగిరీకి,అలాగే మహిళలు,జనరల్,ఇతర తెగలకు సంబందించిన రిజర్వేషన్ల ప్రాతిపదికన ఎవరికి కేటాయిస్తారన్న అంశం తేలనుంది.ఇదిలా ఉండగా పంచాయితీ ఎన్నికలు పరోక్ష పద్దతిలో జరగనున్నప్పటికీ గ్రామాల్లో తప్పని సరిగా రెండు వర్గాల్లో ఒకరు ఒక పార్టీకి మద్దతుగా ఉంటే,మరొకరు వేరొక పార్టీకి మద్దతుగా ఉండే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి.కొన్ని ప్రాంతాల్లో పోటీలో ఇరువురు కూడా ఒకే పార్టీకి మద్దతుదారులుగా ఉండే దాఖలాలు కనిపిస్తున్నాయి.ఈ ఎన్నికలు గ్రామాల్లో తమకంటూ ఒక ప్రత్యేక వర్గం,గుర్తింపు తదితర అంశాలతో ముడిపడే విదంగా అభ్యర్థులు అడుగులు వేస్తున్నారు.ఆగష్టులో ఎన్నికలు జరిగినా జనవరి నాటికి ఓటర్లుగా సంఖ్యనే పరిగణలోకి తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తుంది.ఈ మేరకు రెవెన్యూ శాఖ నుండి ఓటర్ల జాబితా తీసుకోవాలని సూచించింది.అంటే జనవరి 1వ తేదీ నాటికి ఓటర్లుగా నమోదైన వారికి రానున్న పంచాయితీ ఎన్నికల్లో ఓటు హక్కు ఉండబోతుంది.ఇదిలా ఉండగా పార్లమెంటు,అసెంబ్లీ స్థానాలకు ముందస్తు ఎన్నికలు జరుగుతాయని సాగుతున్న ప్రచార నేపథ్యంలో పంచాయితీ ఎన్నికలకు ప్రభుత్వం ముందుకు వెళ్లే అవకాశం లేదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.అయితే ప్రస్తుత పరిస్థితుల్లో పూర్తి రాజకీయ ముఖ చిత్రం ఆవిష్కృతం కావాలన్నా,మెజారిటీ ప్రజానికం ఏ పార్టీకి వెన్నుంటారో తెలుసుకునేందుకు స్థానిక సంస్థల ఎన్నికలే కీలకం అయ్యే అవకాశం ఉంటుందని ప్రభుత్వం భావిస్తుందని కీలక అదికారి దృవీకరించారు

గ్రామ పంచాయితీ సర్పంచ్ పదవికి 'పది' గండం ?

సర్పంచ్.. గ్రామ ప్రధమ పౌరుడు.చదువుంటే ఆ పదవికి వన్నె తెస్తాడు.గ్రామాభివృద్ధికి బాటలు వేస్తాడు.చదువుండీ సంస్కారం లేకపోతే ఆ పదవికే మచ్చ తెస్తాడన్నదీ జగమెరిగిన సత్యం.ఇది అందరికి తెలిసిన విషయమే...ఇన్నాళ్ళు ధన బలం,జన బలం ఉంటే చాలు ..సర్పంచ్ పదవికి పోటీ చేసేందుకు ఉండాల్సిన అర్హతగా పలువురు భావించువారు.ఇటువంటి ఆలోచనలకు తెరదించేలా కేంద్ర ప్రభుత్వం సరికొత్త ఆలోచన చేస్తుందా?..దీనికి అవుననే సమాధానం వచ్చేలా కేంద్రం ప్రత్యేక చట్టం తీసుకువచ్చేలా ఆలోచనలు చేస్తుంది.ఇందుకోసం పలు మార్గదర్శకాలను జారీ చేస్తుంది.దీనిలో భాగంగా ఇక సర్పంచ్ పదవికి పోటీ చేసే అభ్యర్థి ఖచ్చితంగా పదవ తరగతి ఉత్తీర్ణుడు అయి ఉండాలనే సరికొత్త నిబంధనను తెరపైకి తీసుకు వస్తోంది.గ్రామ పంచాయితీ ఎన్నికల్లో నిరక్ష్యరాస్యులు ఇక పోటీ చేసేందుకు అవకాశామే లేకుండా చేయడానికి రంగం సిద్దం అవుతుందనే సంకేతాలు వెలువడుతున్నాయి.విద్యావంతులే సర్పంచ్ పదవికి పోటీ చేసే విధంగా మార్గదర్శకాలను ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం జారీ చేసింది.దీనికి రాష్ట్ర ప్రభుత్వం కూడా గ్రీన్ సిగ్నెల్ ఇచ్చేందుకు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం.గ్రామాల్లో పలుకుబడి ఉండి చదువుకోలేని నిరక్షరాస్యులకు కేంద్రం తీసుకున్న నిర్ణయం వారిని సంకటస్థితిలో నెట్టేలా చేస్తుంది.2013 సంవత్సరంలో జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికల్లో శ్రీకాకుళం జిల్లా 1110 స్థానాలకు ఎన్నికలు జరిగాయి.అప్పట్లో నామినేషన్‌ల దాఖలు చేసిన సమయంలో అభ్యర్థుల దృవపత్రాలలో నమోదు చేసిన అక్షరాస్యతా వివరాలు ప్రకారం దాదాపుగా 636 మంది మంది సర్పంచ్‌లుగా ఎన్నికయ్యారు.వీరిలో 10 నుండి డిగ్రీ,ఆ పైబడి చదవుకున్న వారు 270 మంది ఉండగా 1వతరగతి నుండి 9 వ తరగతి చదువుకున్న వారు 400 మంది వరకు ఉన్నారనేది గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.ఇదిలా ఉండగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై బిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.గ్రామాభివృద్ధి విషయంలో గ్రామ సభలు ఏర్పాటు చేసి ప్రజలు నిర్ణయంతో తీర్మానించిన తువాతే పనులకు కార్యరూపం చేస్తారు.ప్రభుత్వం అమలు చేసే ప్రతీ అభివృద్దినీ గ్రామస్థులకు వివరిస్తూ ప్రజలు సూచించిన అత్యవసరమనుకున్న చోట పనులు పూర్తి చేస్తారు.ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలో తాగునీరు,పారిశుధ్యంపై దృష్టి సారించిన నేతలకు ప్రజలు బ్రహ్మరధం పడతారనటంలో ఎటువంటి సందేహం లేదు.దేశ అభివృద్ధికి పల్లెలే పట్టు కొమ్మలుగా అభివర్ణించే దేశంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారిస్తాయి.అలాంటి సర్పంచ్ పదవికి నిరక్షరాస్యులకు చరమ గీతం పాడి అక్షరాస్యులను ఎన్నుకునేందుకు మార్గదర్శకాలు జారీ చేసేందుకు కేంద్రం కొంత వరకు మొరటుగానే ముందడుగు వేసిందనే చెప్పవచ్చు.ఇందుకోసం దేశంలో పలు రాష్ట్రాల అభిప్రాయాన్ని తెలుసుకునేందుకు ఉత్తర్వులు విడుదల చేసింది.ప్రభుత్వ కార్యాలయాలు నుండి సర్పంచ్‌లకు సర్క్యులర్‌లు అందజేసి విద్యార్హతల విషయంలో వారి అభిప్రాయం తెలుసుకోవాలని బావిస్తుంది.పదవ తరగతి తప్పని సరిగా చేసి వచ్చే ఎన్నికల నాటికి ఈ నిర్ణయాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పిస్తోంది.సర్పంచ్‌లుగా పోటీ చేసేవారు కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై అయోమయానికి, గందరగోళానికి గురవుతున్నారు.దీనిని పక్కాగా అమలు చేస్తే తమ రాజకీయ జీవితం శాశ్వత సమాధికాక తప్పదని వీరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ వయస్సులో ఓపెన్ స్కూల్‌కు వెళ్ళి చదువుకోవడం కష్టతరమేననే అభిప్రాయం తో ఉన్నారు.కేంద్ర నిర్ణయాన్ని పాత తరం వారు వ్యతిరేకిస్తుండగా ..ప్రస్తుత తరం వారు మాత్రం స్వాగతిస్తున్నారు.

సాంకేతిక వినియోగంలో రవాణ శాఖ అగ్రస్థానం

మొదటి పేజీ తరువాయి : ఏదశలో వున్నాయో వినియోగదారులు తెలుసుకొనెలా ఈసాఫ్ట్‌వేరు రూపొం దించారు. దరఖాస్తు చేసాక దాని పరిస్థితి తెలుసుకోవడానికి వినియోగదారుడు మళ్ళీరవాణాశాఖ కార్యాలయానికి వచ్చే పని లేకుండా చేయడానికి దీనిని ఏర్పాటుచేస్తారు. ఇటీవల కొత్తగా రూపొందించిన స్టాటిస్టికల్ ఆనాలిటిక్స్ సిస్టం(ఎస్ఎఎస్) సాఫ్ట్‌వేరు త్వరలో రాష్ట్రవ్యాప్తంగా ప్రవేశపెట్టనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా రవాణా శాఖ కార్యాలయలో దరఖాస్తుల వివరాలు వెబ్‌సైట్‌లోచూడవచ్చు. ప్రస్తుతం రవాణా అధికారులు పర్యవేక్షణలో వెబ్‌సైట్ వుండగా త్వరలో ప్రజలకు అందుబాటులో రానుంది. దరఖాస్తు నెంబరుతో నేరుగా దరఖాస్తు పరిస్థితి తెలుసుకోవచ్చు. దీని వలన తాము ఇంకా ఏ పత్రాలు సమర్పిం చాలో వాహనదారులకు తెలుస్తోంది.రవాణా కార్యాలయంలో ఆయా సేవల కోసం దరఖాస్తుదారుడు ఫీజు చెల్లించిన అనంతరం సిబ్బం ది దరఖాస్తులో వివరాల్ని క్షుణంగా పరిశీలనచేస్తారు. దరఖాస్తులో వివ రాలు ఖచ్చితమని నిర్దారించిన తరువాత పత్రాల్ని పోస్ట్‌ద్వారా చిరునా మాకు పంపిస్తారు. అయితే ఆయా రకాల సేవలు బట్టి వ్యవధి తీసుకుం టారు. ఇతర రాష్ట్రాల సేవలకు వారాల సమయం పడుతుంది. దరఖాసు దారుడు డిటిసి వెంకటేశ్వరావు కృషి ఫలించిందనేచెప్పాలి. ఇప్పటికే సాంకేతికతకు పెద్దపీట వేసిన రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపుపొందింది.

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు

మనంన్యూస్,ఎల్ఎన్‌పేట : అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వం అమలు చేస్తున్న పధకాలు అందిస్తామని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మండలంలోని రావిచంద్రి గ్రామంలో శనివారం నిర్వహించిన 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అలాగే ప్రతీ ఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించిన తర్వాత గ్రామాల్లో ఉన్న ప్రతీ సమస్యను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. మార్చి 31కల్లా శతశాతం మరుగుదొడ్లు నిర్మించాలన్నారు. నియోజకవర్గానికి రెండువేల పెన్సన్లు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ అర్హులందరికీ పించన్లు ఇచ్చేందుకు చంద్రబాబునాయుడు కృషిచేస్తున్నా రన్నారు. మార్చి 18కు వంశధార రిజర్వాయర్ నిర్మాణం పూర్తిచేసి జిల్లాలో ప్రతీ రైతుకు సాగునీరు అందిస్తామన్నారు. ప్రతీ గ్రామంలో 35కుటుంబాలకు ఒక సాధికార మిత్రను ఏర్పాటుచేయడం జరిగిందని వాటి ద్వారా ఆ కుటుంబాలలో ఏ సమస్య వచ్చినా సాధికార మిత్ర కు తెలియజేస్తే సంబంధిత అధికారులకు తెలియజేసి సమస్యల్ని పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. పాతపట్నం ఎమ్మెల్యే కలమట వెంకటరమణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం,అభివృద్ధి రెండు కళ్లుగా టిడిపి ప్రభుత్వం పనిచేస్తుందని, అన్నికులాలకు, మతా లకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అందజే యడం జరుగుతుందన్నారు. అలాగే శ్రీకాకుళం ఎంపి కింజరాపు రామ్మోహన్ నాయుడు మాటా డుతూ పేద ప్రజలందరికీ ఆదుకునే ప్రభుత్వం టిడిపి ప్రభుత్వమేనని, రెండు వందల నుండి వెయ్యి రూ॥లకు పించన్ పెంచి సంవత్సరానికి 12వేలు అందించిన ఘనత చంద్రబాబునాయుడు ప్రభుత్వానికే దక్కిందన్నారు. జిల్లా కలెక్టర్ ధనుంజయరెడ్డి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ మరుగుదొడ్డి నిర్మించుకొని, స్త్రీలను గౌరవాన్ని నిలబెట్టు కోవాలన్నారు.ప్రతీ ఒక్క అధికారి ప్రజలు వద్దకు వెళ్లి తమ సమస్యల్ని అడిగి తెలుసుకొని వాటిని పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే ఒక్కొక్క శాఖ తీరుపై చర్చించారు. ఈ కార్యక్రమములో ఎంపిపి ఒమ్మి క్రిష్ణవేణి,జడ్‌పిటిసి వెలమల సుగుణ, మండల టిడిపి అధ్యక్షుడు శివ్వాల కిషోర్‌బాబు, వంశధార ఈఈ సీతారాంనాయుడు, మండల ప్రత్యేకాధికారి రాజారావు, తహశీల్దార్ బి.వెంకటరావు,ఎంపీడీవో మోహన్‌ప్రసాద్, స్పెషల్ డెప్యూటీ కలెక్టర్ చిన్నికృష్ణ, డిఇలు,సర్పంచ్ లు పుచ్చ అప్పన్న, మహంతి సూర్యనారాయణ, మండల ఉపాధ్యక్షులు పొన్నాన వెంకటరమణ, మాజీ జడ్‌పిటిసి శివ్వాల తేజేశ్వరరావు,పలుశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఫేస్‌బుక్ ప్రియుడు పరార్.. ప్రియురాలు పోలీసులకు ఫిర్యాదు

మొదటి పేజీ తరువాయి : రాష్ట్రం వేరు భాషవేరు అయినా నేరుగా పరిచయం లేని వ్యక్తులతో ప్రేమలో పడుతూ యువత రోడ్డున పడుతున్నారు. విశాఖ గాజువాక ఉక్కు నగరం లో పోలీసులకు అందిన పిర్యాదే ఉదాహణగా చెప్పవచ్చు. ఆమెది ఢిల్లీ, అతనిది రాజస్దాన్ రా ష్ట్రాలు అయినా ఒకరికొరకు ప్రేమలొ పడ్డారు ప్రేమలో పడటానికి కలిసి చదువుకున్న సందర్భం కాదు, ఒకే ప్రాంతం అంతకన్నా కాదు కేవలం ఫేస్ బుక్ పరిచయం కాస్త ప్రేమగా మారింది. ఇం కేముంది ఒకరిపై ఒకరికి నమ్మకాలు చోటు చేసుకోవడంతో ప్రియుడితో కలిసి బ్రతకాలని అనుక ున్న యువతికి మూడునెల్ల ముచ్చటగానే మిగిలింది. జరిగిన సంఘటనతో యువతిని అవాక్కవ్వడమే కాకుండా ఒంటరిగా మిగిలింది. ఓదార్చేందుకు అటు తల్లిదండ్రులు, భందుమిత్ర ులు లేకుండా పోయారు. దిక్కుతోచని స్దితిలో యువతి స్టీల్ ప్లాంట్ పోలీసులను ఆశ్రయించి పిర్యాదు చేసిన సంఘటన వెలుగుచూసింది. వివరాలు ఇలా ఉన్నాయి ఢిల్లీ రాష్ట్రం ద్వారకా ప్రాం తానికి చెందిన కిరణ్ సింగ్ అనే యువతి రాజస్దాన్ రాష్ట్రానికి చెందిన కిషన్‌పాల్ సింగ్‌లు ఇద్దరికీ ఫేస్ బుక్‌లో పరిచయం. వీరి పరిచయం కాస్త ప్రేమగా మారింది. ప్రియుడు విశాఖ స్టీల్ ప్లాంట్‌లో జూనియర్ ట్రైనీంగ్ అవుతున్నాడు. ప్రియుడు కేంద్ర ప్రభుత్వ కర్మాగారంలో జూనియర్ ట్రేనింగ్ అవుతున్న నేపద్యంలో తన జీవితం బాగుంటుందనే నమ్మకం, ప్రియుడి బరోసాను నమ్మింది. విశాఖ వస్తే వివాహం చేసుకోగలనని ప్రియురాలికి చెప్పడంతో ఢిల్లీ నుండి రెక్కలు కట్టుకొని విశాఖలో వాలిపోయింది. ఇద్దరూ స్టీల్ ప్లాంట్ సెక్టర్ 6లో ట్రేనీ క్వార్టరులో మూడునెలల పాటు సహజీవనం సాగించారు. ఇంతలో ప్రియుడు కిషన్ పాల్ సింగ్ ట్రైనింగ్ పూర్తి కావడంతో ఇద్దరూ కలిసి ఢిల్లీకి పయనమైయ్యారు. ఢిల్లీ చేరుకోగానే ప్రియురాలు కిరణ్ సింగ్‌ను అక్కడే వదిలి పరారైయ్యాడు ప్రియుడు ఎంతకీ కనిపించకపోవడంతో దిక్కుతోచని స్దితిలో మరళా విశాఖ చేరుక ున్న యువతి విశాఖ ఉక్కు కర్మాగారంలో వాకాబు చేయగా ట్రైనింగ్ పూర్తి చేసుకుని వెళ్ళి పోయాడని సమాచారంతో ఖంగుతిన్న యువతి స్టీల్ ప్లాంట్ పోలీస్టేషన్‌లో పిర్యాదు చేసింది , పిర్యాదు అందుకొన్న పోలీసులు కేసునమోదు చేసి కిషన్ పాల్ సింగ్ కొరకు వెతికే పనిలో పడ్డారు.

స్వచ్ఛంద సేవలతోనే ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి

గాజువాక, మనం న్యూస్ : ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన అందరి భాద్యతగా ఉండాలని ఆర్ఈ సిఎస్ మాజీ డైరెక్టర్ దొడ్డి బాలాజి తెలిపారు. కార్యక్రమంలో భాగంగా తోకాడలోని మోడల్ ప్రైమరీ పాఠశాల విద్యారు లకు గాజువాకకు చెంది స్వచ్ఛంద సేవా కార్యక్ర మాలు నిర్వహిస్తున్న నమ్మిసూర్యారావు అందిం చిన 28 వేల రూపాయలు విలువ చేసే స్టీలు కంచాలు, పుస్తకాలు, వృద్దులకు దుప్పట్లు, పంచిపె ట్టారు. ముఖ్య అతిధి బాలాజీ మాట్లా డుతూ సమాజసేవకు అంకితమైన నమ్మి సూర్యారా వును ఆయన అభినందిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వచ్ఛభారత్



(మనం ప్రతినిధిపొందూరు) : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమాలన్ని నిర్వహించారు. ప్రాంగణంలో ఉన్న పరిసరాలను శుభ్రపరిచారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పి.రామ్ మనోహర్ మాట్లాడుతూ విధ్యార్థులు ఆరోగ్యంగా జీవించాలంటే మన చుట్టూ ఆరోగ్యకరమైన వాతావా రణం రూపకల్పన చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.అనంతరం విధ్యార్థులు చేత జన్మభూమికి సంబందించిన ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో లైబ్రేరియన్ పి.ఇందిరా దేవి, కళాశాల సిబ్బంది కూన సన్యాసప్పడు,మురళి,బాలు,విజ యలక్ష్మి,గోవిందరావు,విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పైపులైన్ ప్రారంభించిన సర్పంచ్

(కవిటి.మనంప్రతినిధి): శ్రీకాకుళంజిల్లా కవిటి మండలంలోని పెద్ద మెళియపుట్టుగ గ్రామంలో ఖురేషిన అమ్మవారు గుడి వద్ద త్రాగునీటి పైపులైన్ సర్పంచ్ పాండవ.శేఖర్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎమ్.పి.టి.సి.మేనాక.వెంకట రమణమ్మ,దీనబం దు,ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామసిరి....అంతా సంపద



(కవిటి.మనంప్రతి నిధి): శ్రీకాకుళంజిల్లా కవిటి మేజర్ పంచాయ తీలో ఘనవ్యర్థపదార్థాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఘన వ్యర్థ పదార్థాల నుండి సంపద ను స ష్టించవచ్చును అని సర్పంచ్ పాండవ.చంద్రశేఖర్ తెలిపారు తదుపరి స్వచ్ఛ్ భారత్ లో భాగంగా మరుగుదొడ్లు పై అవగాహన ర్యాలీ నిర్వహించారు.స్వచ్ఛ్ సిక్కోల్ స్వచ్ఛ కవిటి నినాదాలతో ప్రజల్లో గ్రామ పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.

శాశ్వత లోక్ అదాలత్ సభ్యులు గా పాతృని పాపారావు నియామకం

ఆమదాలవలస,మనంప్రతినిధి: జిల్లా శాశ్వత లోక్ అదాలత్ సభ్యులు పాతృని పాపారావుని నియమించినట్లు విలేకరులకు శనివారం తెలిపారు.బిఆర్ నగర్‌లో ఆయన మాట్లాడుతూ విద్యార ంగంలో విశేష ప్రతిభ కనబరిచిన తనకు న్యాయశాఖలో శాశ్వత లోక్అదాలత్ సభ్యులు గా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించిందని తెలిపారు.అదేవిధంగా భారత దేశంలో విద్యారంగానికి ఇంతవరకు ఏ గుర్తింపు ఇవ్వలేదని,తొలిసారిగా శాశ్వత లోక్అదాలత్ సభ్యునిగా జిల్లా నుండి గుర్తించారని,ఇది జిల్లాకే గర్వకారణమన్నారు.కేం ద్రరాష్ట్ర ప్రభుత్వరంగసంస్థ లఎదురవుతున్నసమస్యలను గుర్తించి వాటి పరిష్కార మార్గాలను తెలుపడమే దీని ముఖ్యఉద్దేశ్యమని తెలిపారు.ముఖ్యంగా గృహ,రహదారులు,బిఎస్ఎన్ఎల్,పోస్టల్,రవా ణా,విద్య,వైద్య,బ్యాంకింగ్,రంగాలలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారదిశగా సలహాలు,సూచనలు ఇవ్వడమే ఈ న్యాయసేవాదికా ర సంస్థ ముఖ్యఉద్దేశ్యమని పాతృని పాపారావు తెలిపారు.

ఆదర్శ గ్రామాలుగా పునరావాస కాలనీలు

జెసి కె.వి.ఎన్.చక్రధరబాబు



(మనం ప్రతినిధి శ్రీకాకుళం) వంశధార పునరావాస కాలనీలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుతామని జాయింట్ కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధరబాబు అన్నారు. పునరావాస కాలనీల్లో నివశిస్తున్నవారికి చంద్రన్న సంక్రాంతి కానుకతోపాటు అదనంగా 20 కిలోల బియ్యం పంపిణీ కార్యక్రమం ఆమదాలవలస మండలం గాజుల కొల్లివలస పునరావాస కాలనీలో శనివారం జరిగింది ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. పునరావాస కాలనీల్లో అన్ని మౌళిక వసతులు కల్పిస్తామని అన్నారు. ఇప్పటికే తాగునీరు, విద్యుత్, సిమెంటు, రహదారు వంటి సౌకర్యాలు కల్పించామని చెప్పారు. ప్రతి ఇంటా ఆనందం ఉండే విధంగాను, వారి జీవన ప్రమాణాలు మెరుగుపడే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పునరావాస కాలనీ వాసులు పూర్తిస్థాయిలో స్థిరపడే వరకు బాధ్యత తీసుకుంటామని భరోసా ఇచ్చారు. నిర్వాశితులకు అన్ని కార్యక్రమాల్లో మొదటి ప్రాధాన్యతను కల్పిస్తున్నామని చెప్పారు. చంద్రన్న సంక్రాంతి కానుకతోపాటు అదనంగా 20 కిలోల బియ్యం పంపిణీ పునరావాస కాలనీల్లో చేస్తున్నామని ఆయన చెప్పారు. ప్రతీ శాఖను కాలనీలకు పంపించి ఆ శాఖ ద్వారా అందజేయాల్సిన కార్యక్రమాలు అదేవిధంగా అన్ని చర్యలు చేపట్టామని ఆయన పేర్కొన్నారు. ప్రతి వారం కాలనీల్లో పర్యటించుటకు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. కాలనీల్లో ఉపాది కలిగే విధంగా కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ప్రతి ఇంటికి ప్యాకేజీ అందించామని చెప్పారు. ప్రతి శనివారం వంశదార నిర్వాసితుల కోసం ప్రత్యకంగా నిర్వహించిన గ్రీవెన్సులో వచ్చిన 9 వం దలకు పైగా ధరఖాస్తులను పరిశీలించి ప్యాకేజీని అందించామని ఆయన చెప్పారు. మొత్తం 6672 నిర్వాసిత కుటుంబాలకు రూ 388 కోట్లు చెల్లించామని అన్నారు. చలిలో ఇబ్బందులు పడుతున్న నిర్వాసితులను చూసి జిల్లాలో పనిచేస్తున్న అన్ని శాఖల ఉద్యోగులు రూ 13 లక్షల వరకు విరాళాలుగా ఇచ్చి దుప్పట్లు పంపిణీకి శ్రీకారం చుట్టారని చెప్పారు. వైద్య శాఖ ద్వారా రెండు దోమ తెలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రతి శాఖ నుండి మంజూరు చేసే పనులను నిర్వాసిత కాలనీలకు మంజూరు చేయిస్తామని చెప్పారు.

2 వేల గృహాలు మంజూరు

కొత్త ప్రదేశంలో నివాసాలు ఏర్పాటుచేసుకుని కొత్త జీవితాలు ప్రారంభించి నిర్వాసితుల జీవన ప్రమాణాలు పెంచుటకు చర్యలు తీసుకున్నామన్నారు. నిర్వాసిత కాలనీలకు కొతత్గఆ 2వేల వరకు గృహాలు మంజూరుకానుందని ఆయన తెలిపారు. ఇప్పటికే 8 వందల వరకు గృహాలు మంజూరు అయ్యాయని అన్నారు. రానున్న రెండు నెలల్లో చాలావరకు సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం కాలనీలో పర్యటించిన జాయింట్ కలెక్టర్‌కు యూత్ ప్యాకేజీ అందకుండా కొంత మంది యువత ఉన్నారని ఉపాధి అవకాశాలు ఉండటం లేదని నిర్వాసితులు తెలియజేయగా యూత్ ప్యాకేజీ పరిశీలిస్తామన్నారు. అర్హులైన ఎవ్వరూ నష్టపోరని ఆయన స్పష్టంచేసారు. ఉపాధి కల్పనకు 20 రోజుల్లో జాబ్‌మేళా ఏర్పాటు చేస్తామని అన్నారు. అయితే ఉద్యోగం వచ్చిన చోటుకు వెళ్లి పనిచేయుటకు సిద్ధంగా ఉండాలని స్పష్టంచేసారు. కాలనీల్లో సీసీ రోడ్లు, విద్యుత్, తాగునీరు, కల్పించారని కాలనీ వాసి గొర్లె రామశంకరరావు తెలిపారు. మౌళిక సదుపాయాల కల్పన వేగవంతంగా జరుగుతుందని, అందుకు కృషిచేస్తున్న కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌కు అభినందించారు. కాలనీలో స్వయం ఉపాధి కార్యక్రమాలు ఏర్పాటుచేయాలని బల్క్,మిల్క్ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. అందుకు జాయింట్ కలెక్టర్ సుముఖత వ్యక్తంచేసారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి బలివాడ దయానిధి, జిల్లా పౌరసరఫరాల అధికారి జి. మోహన్ బాబు, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఆర్. వెంకటేశ్వరరావు, తహశీల్దార్లు జె. రామారావు, బాబ్జీరావు, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి కృషి



(మనం ప్రతినిధిపొందూరు)ః పల్స్ సర్వేలో ప్రతీ ఒక్కరూ బాగస్వామ్యులు కావాలసిన అవసరం ఉందని, నిరంతరం ప్రలతో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో తమ ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని ప్రభుత్వ విప్ కూన రవికుమార్ పేర్కొన్నారు.మండలం గోకర్ణపల్లి గ్రామంలో శనివారం జరిగిన జన్మభూమిమా ఊరు కార్యక్రమంలో విప్ పాల్గొని మాట్లాడారు.పల్స్ సర్వే వలన అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ పధకాలు ఖచ్చింతంగా అందేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. ప్రతీ ఒక్కరి ముఖాల్లో చిరునవ్వులు చూడాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం పలు సంక్షేమ పధకాలను ప్రవేశపెడుతుందని.ఈ ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందని అన్నారు.ఎవరు ఎన్ని రాజకీయాలు చేసినా జన్మభూమి వేధికగా రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ పధకాలు అందించడమే తమ లక్ష్యం అని చెప్పారు.గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రతీ ఒక్కరూ ముందుకురావాలని సూచించారు.ఉన్న వనరులు వినియోగానికి నడుంబిగించి స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణంలో అందరూ భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు.ప్రతీ 2 ఎకరాలు ఉన్న రైతుకు జలసిరి పథకంలో బాగంగా బోర్లు మంజూరు చేస్తామని అన్నారు.ప్రతీ ఇంటిలో పెళ్ళి కాకుండా ఉండిపోయిన నిరుపేద ఆడపడుచులకు పించను ఇచ్చేందుకు తమ ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు.9వ తరగతి నుండి ఇంటర్ వరకు చదువుతున్న పలువురు విద్యార్ధులకు స్కాలర్‌షిప్‌లు,చంద్రన్న సరుకులు,చంద్రన్న బీమా పత్రాలు అందజేశారు.గ్రామంలో జరిగిన గర్భిణీల సీమంత కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపిడివో బాలసుబ్రహ్మణ్యం,ప్రత్యేక అధికారి వెంకటేశ్వరరావు,ఉపాధి హామీ ఎపిఎం శోబారాణి,సర్పంచ్ శ్రీరంగనాయకులు,పలువురు ఎంపిటిసిలు,సర్పంచ్‌లు,పలు శాఖల అదికారులు పాల్గొన్నారు.

ఊపిరి పీల్చుకున్న పోలీసులు...

గోకర్ణపల్లి గ్రామంలలో జన్మభూమి కార్యక్రమం శనివారం ప్రశాంతంగా ముగిసింది.ఏ క్షణాన ఏమి జరుగుతుందో తెలియక.. అదికారులు కార్యక్రమ నిర్వహణపై అప్రమత్తం అయ్యారు.ఇందుకోసం పొందూరు ఎస్ఐ బాలరాజు ఆద్వర్యంలో శాంతిభద్రతలు అదుపు తప్పకుండా ఉండేందుకు ప్రేత్యేక చర్యలు చేపట్టారు.అయితే ఎటువంటి అవాంతరాలు చోటు చేసుకోక పోవడంతో అదికారులు ఊపిరి పీల్చుకున్నారు.

దినఫలం (జనవరి 7)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

తలపెట్టిన పనులు నెరవేరుతాయి.ప్రేమ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి.ఆర్థికంగా పురోగతి సాధించే అవకాశాలున్నాయి. ఉద్యోగ పరిస్థితులు కూడా సానుకూలంగా ఉంటాయి.సహోద్యోగుల ఒత్తిడి పెరుగుతుంది.కోర్టు వివాదాలు మీకు అనుకూలంగా పరిష్కారమవుతాయి.

వృషభం (కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

ఆదాయానికి లోటు ఉండదు.కానీ ఖర్చులు పెరిగి, ఒక్కోసారి అప్పులు చేయాల్సి వస్తుంది.పెళ్లి ఏర్పాట్లలో నిమగ్నం అవుతారు.ప్రేమ వ్యవహారాల్లో ఆశించిన సహకారం లభించకపోవచ్చు.ఆరోగ్యం చికాకు కలిగిస్తుంది.ఉద్యోగ పరిస్థితులు నిరాశ కలిగిస్తాయి.

మిధునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1. 2. 3)

ఉద్యోగంలో పైఅధికారుల మెప్పు పొందుతారు.ఇష్టపడిన ప్రాంతానికి బదిలీ అయ్యే సూచనలున్నాయి.అదనపు బాధ్యతలు ఉంటాయి.ఆదాయం బాగానే ఉంటుంది.ప్రేమ, పెళ్లివ్యవహారాలకు అనుకూల సమయం.కోర్టు కేసులు అనుకూలంగా పరిష్కారం అవుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ఇష్టం లేని ప్రాంతాలకు బదలీ అయ్యే సూచనలున్నాయి. ఆదాయం బాగానే ఉంటుంది కానీ, ఖర్చులు అదుపు తప్పుతాయి. ఆరోగ్యం కుదుటపడుతుంది. బంధుమిత్రులు అవసరానికి ఆదుకోరు. ఓ కుటుంబ సభ్యుడి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

అడపా దడపా ప్రయాణాలు చేసే అవకాశం ఉంది. బంధుమిత్రులతో వాగ్వాదాలకు దిగకండి. ఆవేశకావేషాలకు ఇది సమయం కాదు. ఖర్చులకు కళ్లెం వేయాలి. పెళ్లి సంబంధాలు కుదిరే అవకాశం ఉంది. ప్రేమ వ్యవహారాలు విజయవంతం కాకపోవచ్చు.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

ఇంట్లో మనశ్శాంతి నెలకొంటుంది. ఆదాయం నిలకడగా ఉంటుంది. విహార యాత్రకు ప్లాన్ వేస్తారు. అర్ధాష్టమ శని కారణంగా తరచూ ఆరోగ్య సమస్యలు ఎదురవుతుంటాయి. కోర్టు కేసులు సంతృప్తికరంగా పరిష్కారం అవుతాయి. పని భారం బాగా పెరుగుతుంది.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

ఉద్యోగంలో తోటి ఉద్యోగులు తమ అవసరాలకు మిమ్మల్ని ఉపయోగించుకుంటారు. రియల్టీ రంగంలోని వారికి కలిసి వచ్చే కాలం. ప్రయాణాలు ఎక్కువవుతాయి. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమ వ్యవహారాలు చాలావరకు ఫలిస్తాయి.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

ఇంట్లో ఈగల మోత బయట పల్లకీల మోత అన్నట్టుగా ఉంటుంది.గృహ సమస్యలు చికాకు పెడతాయి.ఉద్యోగంలో అనుకూల పరిస్థితులు ఏర్పడుతాయి.శుభ కార్యాలకు సంప్రదింపులు జరుపుతారు.ప్రేమల్లో తొందరపడకండి. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

ఉద్యోగం మారడానికి గట్టి ప్రయత్నాలు చేస్తారు. ప్రస్తుతం ఉన్న ఉద్యోగంలో చికాకులు పెరుగుతాయి. బంధుమిత్రుల రాకపోకలు ఎక్కువవుతాయి. ప్రమోషన్ రావడానికి అవకాశం ఉంది. ప్రేమలకు దూరంగా ఉండండి. ఆరోగ్యం మీద శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉంది.

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4, శ్రవణం, ధనిష్ట 1, 2)

ఇల్లు మారాలని నిర్ణయించుకుంటారు. స్థాన చలనానికి కూడా అవకాశం ఉంది. ఆదాయం బాగున్నా ఖర్చులు పెరుగుతాయి. ప్రేమ వ్యవహారాలు మిమ్మల్ని ఇబ్బంది పెడతాయి.పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. ప్రయాణాలు చేయాల్సి రావచ్చు.

కుంభం (ధనిష్ఠ 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

అన్ని విధాలా అనుకూలమైన సమయం. వృత్తి ఉద్యోగాలలో అనుకూలత ఉంటుంది. సమాజంలో పేరు ప్రతిష్ఠలు పెరుగుతాయి. ఆదాయం పెరుగుతుంది. బంధు మిత్రులకు సహాయం చేస్తారు. పిల్లలకు సంబంధించి శుభ వార్తలు వింటారు.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

పెళ్లి ప్రయత్నాలు సఫలం అవుతాయి. ఆదాయానికి లోటు ఉండదు. అప్పులు తీర్చే ప్రయత్నం చేస్తారు. పెళ్లి సంబంధాలు కుదురుతాయి. ప్రేమ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. జీవిత భాగస్వామి ఆరోగ్యం జాగ్రత్త. పిల్లల నుంచి సమస్యలు ఎదురవుతాయి.

కుటుంబ వికాసంతోనే సమాజ వికాసం

మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత

ఆమదాలవలస,మనంప్రతినిధి: సమాజం పూలవనం లాంటిదని,పూలవనం లోని ప్రతీపువ్వు ఒకవ్యక్తి,శక్తి,వ్యక్తివికాసంతోనే కుటుంబం వికసిస్తుంది.కుటుంబవికాసంతోనే సమాజవికాసం ప్రకాశింపచేస్తుందని ఆమదాలవలస మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత అన్నారు.శనివారంప్రభుత్వం జన్మభూమిమాఊరు కార్యక్రమం ను కసింవలసపేట,తురకపేటలలో ఘనంగా ప్రారంభించారు.ఈ సంధర్భంగా మున్సిపాలిటీ లో గల3,6వార్డులలో నిర్వహించారు.ఈ సంధర్భంగా పాల్గోన్న చైర్‌పర్సన్ మాట్లాడుతూ కుటుంబవికాసమేసమగ్రరాష్ట్ర వికాసం సంపూర్ణ దేశ వికాసం అని తద్వారా రాష్ట్రం,దేశం లోని అన్నిప్రాంతాలలో అన్నిరంగాలు అభివృద్ది తో విరగబూస్తాయని,ఆర్దికవృద్దితో ప్రతీ కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కుటుంబవికాసానికి 15 సూత్రాలను ప్రవేశపెట్టారని వివరించారు.జన్మభూమి కార్యక్రమం ద్వారా కుటుంబవికాసానికి అంకితమవుతూ మనందరం కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సంధర్బంగా నిండుగర్భిణీలకు శ్రీమంతంచేసారు.అలాగే చంద్రన్న సంక్రాంతి కానుకలు అందచేసారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బొడ్డేపల్లి రాము,ఎఈ లు శ్రీనివాసరావు,ఆర్ఐ టి.గోవిందరావు,కౌన్సిలర్ల్ ఇంజరాపు విశ్వనాధం,పట్టణ జన్మభూమి కమిటీ సభ్యులు తమ్మినేని విద్యాసాగర్,తదితరులు పాల్గోన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గీత

ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి కృషి

మనం ప్రతినిధిపొందూరు:పల్స్ సర్వేలో ప్రతీ ఒక్కరూ బాగస్వామ్యులు కావాలసిన అవసరం ఉందని, నిరంతరం ప్రలతో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో తమ ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని ప్రభుత్వ విప్ కూన రవికుమార్ పేర్కొన్నారు.మండలం గోకర్ణపల్లి గ్రామంలో శనివారం జరిగిన జన్మభూమిమా ఊరు కార్యక్రమంలో విప్ పాల్గొని మాట్లాడారు.పల్స్ సర్వే వలన అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ పధకాలు ఖచ్చింతంగా అందేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. ప్రతీ ఒక్కరి ముఖాల్లో చిరునవ్వులు చూడాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం పలు సంక్షేమ పధకాలను ప్రవేశపెడుతుందని.ఈ ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందని అన్నారు.ఎవరు ఎన్ని రాజకీయాలు చేసినా జన్మభూమి వేధికగా రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ పధకాలు అందించడమే తమ లక్ష్యం అని చెప్పారు.గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రతీ ఒక్కరూ ముందుకురావాలని సూచించారు.ఉన్న వనరులు వినియోగానికి నడుంబిగించి స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణంలో అందరూ భాగస్వామ్యులు కావాలని పిలపునిచ్చారు.ప్రతీ 2 ఎకరాలు ఉన్న రైతుకు జలసిరి పధకంలో బాగంగా బోర్లు మంజూరు చేస్తామని అన్నారు.ప్రతీ ఇంటిలో పెళ్ళి కాకుండా ఉండిపోయిన నిరుపేద ఆడపడుచులకు పించను ఇచ్చేందుకు తమ ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు.9వ తరగతి నుండి ఇంటర్ వరకు చదువుతున్న పలువురు విద్యార్ధులకు స్కాలర్‌షిప్‌లు,చంద్రన్న సరుకులు,చంద్రన్న బీమా పత్రాలు అందజేశారు.గ్రామంలో జరిగిన గర్భిణీల సీమంత కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపిడివో బాలసుబ్రహ్మణ్యం,ప్రత్యేక అధికారి వెంకటేశ్వరరావు,ఉపాధి హామీ ఎపిఎం శోబారాణి,సర్పంచ్ శ్రీరంగనాయకులు,పలువురు ఎంపిటిసిలు,సర్పంచ్‌లు,పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఊపిరి పీల్చుకున్న పోలీసులు...

గోకర్ణపల్లి గ్రామంలలో జన్మభూమి కార్యక్రమం శనివారం ప్రశాంతంగా ముగిసింది.ఏ క్షణాన ఏమి జరుగుతుందో తెలియక.. అధికారులు కార్యక్రమ నిర్వహణపై అప్రమత్తం అయ్యారు.ఇందుకోసం పొందూరు ఎస్ఐ బాలరాజు ఆద్వర్యంలో శాంతిభద్రతలు అదుపు తప్పకుండా ఉండేందుకు ప్రేత్యేక చర్యలు చేపట్టారు.అయితే ఎటువంటి అవాంతరాలు చోటు చేసుకోక పోవడంతో అదికారులు ఊపిరి పీల్చుకున్నారు.

థామస్ పేట ఇళ్ళు పున్నర్నిర్మాణానికి హైకోర్టు అనుమతి



నెల్లిమర్ల,మనంన్యూస్ : నగర పంచాయితీ పరిధిలో గల థామస్ పేటలో అగ్ని ప్రమాదానికి గురయిన ఇళ్ళతో పాటు 43 ఇళ్ళు రేకు షెడ్‌లు నిర్మాణానికి హైకోర్టు అనుమతి ఇచ్చిందని ఎయిమ్స్ గ్రూపుల సంస్థల అధినేత కడగల ఆనందకుమార్ చెప్పారు. శనివారం థామస్ పేటలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ, సుమారు 70 సంవత్సరాలుగా థామస్‌పేటలో నివాసముంటున్న కార్మిక కుటుంబాలు అగ్ని ప్రమాదాలు, తుఫాన్‌ల వలన ఇల్లు కోల్పోయి నిరాశ్రయులు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.నెల రోజుల వ్యవదిలో రెండు సార్లు అగ్ని ప్రమాదాలు జరిగి కార్మిక కుటుంబాలు సర్వం కోల్పోయి నిరాశ్రయులయ్యారని అన్నారు. ఈ నేపద్యంలో కార్మికులు హైకోర్టును ఆశ్రయించడం జరిగిందని చెప్పారు. హైకోర్టు 43 ఇళ్లకు రేకుషెడ్‌లు నిర్మించుకోవడానికి అనుమతి ఇవ్వడం జరిగిందని ఆనంద్ అన్నారు. ఈ నిర్మాణాలను అడ్డుకుంటే శిక్షార్హులని అన్నారు. కోర్టు అనుమతి ఇవ్వడం థామస్ పేట కార్మికుల విజయమని అభివర్ణించారు. మరో వంద ఇళ్ల నిర్మాణానికి అనుమతి కోసం త్వరలో హైకోర్టును ఆశ్రయిస్తామని చెప్పారు. తనను థామస్‌పేట సమస్య విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మందలించినట్లు యాజమాన్యం చేస్తున్న ప్రచారం అవాస్తమని ఆయన ఖండించారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు రెడ్డి వేణు, ఆల్తి శ్రీనువాసరావు, జోగారావు,మజ్జి నాగమణి, అప్పలనర్సమ్మ,మజ్జి నాని తదితరులు పాల్గొన్నారు.

పేదలపై మమకారం చూపాలి

రాష్టనీటిపారుదల బోర్డుసభ్యులు ఎమ్ .రమేష్



ఆమదాలవలస,మనంప్రతినిధి: సమాజంలో ఉన్న పేదలపై మమకారం చూపాలని రాష్టనీటి పారుదలబోర్డుసభ్యులు మొదలవలస రమేష్ అన్నారు.శనివారం బిఆర్.నగర్‌లో ఉన్న పొన్నాడ.అప్పలనరస మ్మ,చినవాడు సేవాసంస్ద ఆద్వర్యంలో టిడిపి నాయకులు పొన్నాడవరహానర్సి ంహులు పేదలకు సంక్రాంతికి బట్టలు పంపిణీ చేసారు.ఈ సంధ ర్భంగా పాల్గోన్న ఎమ్.రమేష్ మాట్లాడుతూ సమాజంలో నిరాదరణకు గురవుతున్న ఎందరో అభాగ్యులును ఆదుకోవలసిన ఆవశ్యకత ప్రతీ ఒక్కరి పై ఉందన్నారు.పేద లకు పండుగ సంధర్బంగా బట్టలు ఇవ్వడం శుభపరిణామమని సేవాసంస్ద సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాదికార సంస్ద శాశ్విత సభ్యులు పాతృని.పాపారావు,బిఆర్‌నగర్ సంక్షేమ సంఘం అద్యక్ష,కార్యదర్శి వై.లక్ష్మీనారాయణ,సిహెచ్ ఆదినారాయణ,అప్పలస్వామి,బెండి గోపి,మాజీ కౌన్సిలర్ జి.సింహాద్రి,నియోజకవర్గ పాస్టర్స్ సంఘం అద్యక్షులు రాడ విజయ్‌కుమార్,లతోపాటు అధిక సంఖ్యలో పాల్గోన్నారు.ఈ సంధర్బంగా లెప్రీసీకాలనీ వాసులు వందమందికి బట్టలు అందచేసారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వచ్ఛభారత్

మనం ప్రతినిధిపొందూరు: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వఛ్చభారత్ కార్యక్రమా లన్ని నిర్వహించారు.ప్రాంగణంలో ఉన్న పరిసరాలను శుభ్రపరిచారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పి.రామ్ మనోహర్ మాట్లాడుతూ విధ్యార్దులు ఆరో గ్యంగా జీవించాలంటే మన చుట్టూ ఆరోగ్యకరమైన వాతావారణం రూపకల్పన చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.అనంతరం విధ్యార్దులు చేత జన్మభూమికి సంబందించిన ప్రతిజ్ఞ చేయించారు.ఈకార్యక్రమంలో లైబ్రేరియన్ పి.ఇందిరా దేవి, కళాశాల సిబ్బంది సన్యాసప్పడు,మురళి,బా లు,విజయలక్ష్మి,గోవిందరావు,విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం అమలు నత్తనడకే

– డిబిఎస్‌యు రాష్ట్రప్రధాన కార్యదర్శి

విజయనగరం, మనం న్యూస్ : ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ అమలు, దళిత ఆదివాసీల అభివృద్ధిపై శనివారం దళితబహుజన రిసోర్స్ సెంటర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నేషనల్ క్యాంపైన్ అనే దళిత హ్యూమన్ రైట్స్ వాచ్,నేషనల్ ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం అమలు నత్తనడగానే వుందని,సబ్‌ప్లాన్ చట్టం ప్రకారం దళిత, ఆదివాసీలు సమగ్ర,సత్వర అభివృద్ధి సాదించలేక పోయిందని ప్రభుత్వం కేటాయింపులు చూపిస్తున్నప్పటికీ ఖర్చు చేయటలో పూర్తిగా విఫలమైందని తెలిపారు. రాష్ట్రంలో గల 29 ప్రభుత్వ శాఖల్లో 100 శాతం ఖర్చుచేసిన శాఖ 2014-15లో 2శాతం, 2016-17లో 10 శాతం,2017-18లో 1 శాతం మాత్రమేనని, 50శాతం-70శాతం ఖర్చుచే సిన శాఖలు 21 శాతం మాత్రమే ఉన్నట్లు ప్రభుత్వ లెక్కలు చూపిస్తు న్నాయని అన్నారు. అంబేద్కర్ ఓవ ర్సీస్ నిధులు 2శాతం ఖర్చుపెట్టగా,మెరిట్ అండ్ అప్ గ్రేడ్షన్‌లో 10 శాతం ఖర్చుపెట్టడం విచారకరమని తెలిపారు.దళిత,ఆదివాసీల అభివృద్ధిపై ప్రభుత్వ వివక్షత చూపుతుందని తెలిపారు. రాష్ట్రంలో మాత్రమే చట్టం గాకుండా దేశవ్యాప్తంగా చట్టం తీసు కురావాలని ,నిధిల మళ్ళింపు ను అరికట్టేందుకు సోషల్ ఆడిట్‌ను నిర్వహిం చాలని, సబ్‌ప్లాన్ చట్టం నిధులు వినియోగంపై వెబ్‌సైట్‌ను ప్రారంభిం



చాలని ప్రభుత్వాన్ని డిమాం డ్‌చేసారు. రాష్ట్రస్థాయి సమీక్షల్లో పాల్గొన్న దళిత బహుజన గ్రామిక యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.చిట్టిబాబు మాట్లాడుతూ సబ్‌ప్లాన్ నిధులను నేరుగా ఎస్సీ, ఎస్టీల వ్యక్తులకు ,కుటుంబ ఆలకు లేదా కమ్యూనీటికి ఉపయోగపడే పథకాలు ను రూపొందించా లని,కాగా నివేదిక ప్రకారం ప్రణాళిక స్కీముల తయారీ గ్రామ స్థాయి నుండి ప్రణాళికలు రూపొంది ంచాలని 41 ప్రభుత్వ శాఖలో అమలువుతున్న పథకాల వివరాలుకై కలెక్టర్ జిల్లాలో ప్రచారం నిర్వహించాలని విజయనగరం జిల్లాలో చంద్రన్న బాట, ఉన్నతి స్కీములు ఖర్చులు దుర్వినియోగం అయ్యాయని తెలిపారు. సెక్షన్ 22(11) ప్రకారం 2 నెలలకొక్కసారి జిల్లా స్థాయి సమావేశాలు నిర్వహించటాలేదని తెలిపారు. దళిత ప్రజా సంఘాలను, స్వచ్చంధ సంస్థలను విజలెన్స్ రీమోనటరింగ్‌లో భాగస్వామ్యులను చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో అధికార్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొనగా విజయన గరం జిల్లా నుండి సమజ చైతన్య స్వచ్చంద సేవా సంఘం కోఆర్డినేటర్ నగర, వర ప్రసాద్ ,డిబిఎస్‌యు ప్రతినిది బంగారు దుర్గారావులు పాల్గొన్నారు.

కంప్యూటర్ అసిస్టెంట్ పోస్టుకోసం దరఖాస్తులకు ఆహ్వానం

విజయనగరం, మనం న్యూస్ : జిల్లా ప్రధాన న్యాయమూర్తి కార్యాలయంలో కాంట్రాక్టు పద్దతిలో కంప్యూటర్ సహాయకునిగా పనిచేసేందుకు అర్హతలు,ఆసక్తిగల అభ్యర్దుల నుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా జడ్జి ఎ.గిరిధర్ తెలిపారు. మంచి ఆరోగ్యం కలిగివుంటూ ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణులైన అభ్యర్దులు ధరఖాస్తు చేసేందుకు అర్హులని పేర్కొన్నారు.ఈ పోస్టులకు అభ్యర్దులను ఎంపిక చేసే నిమిత్తం సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్‌లో వారికి గల నైపుణ్యాన్ని పరీక్షించే విధంగా ఒక పరీక్ష నిర్వహిస్తారని, దీనితో పాటు ఇంటర్వ్యూ కూడా నిర్వహిస్తామన్నారు. విజయనగరం పట్టణంలో నివసించే వారికి ఎంపికలో ప్రాధాన్యత వుంటుందన్నారు. తుది ఎంపికకోసం అభ్యర్దులు రాష్ట్ర ఉన్నత న్యాస్థానానికి హాజరు కావలసి వుంటుందని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్దులు తమ పూర్తి వివరాలతో బయోడేటాను జనవరి 30వ తేదీలోగా జిల్లా జడ్జి,విజయనగరం వారికార్యాలయంలో అందజేయాలన్నారు. ఎంపికైన అభ్యర్దులకు నెలకు 17,500 పారితోషికంగా చెల్లించడం జరుగుతుందన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరీయల్ పంపిణీ



(మనం ప్రతినిధి శ్రీకాకుళం) స్థానిక పీఎస్ఎన్ఎంహెచ్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు చౌదరి రమణి, యువజన కాంగ్రెస్ నాయకులు చౌదరి సతీష్ పుస్తకాలు, పెన్నులు, స్టడీ మెటీరియల్ శనివారం పంపిణీ చేశారు. ఈ సందరేంగా చౌదరి రమణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతు న్న పిల్లల్ని ప్రోత్సహించేందుకు, వారు మరింతగా రాణించేందుకు ప్రతి ఏటా తనకు తోచిన రీతిన వీరికి సాయం చేస్తున్నానని అన్నారు.మార్కుల సాధనే ధ్యేయంగా ఒత్తిడికి గురికావద్దని హితవు పలికారు. పరీక్షల సమయంలో నిద్ర మాని గంటల తరబడి చదవడం అంత మంచిది కాదని, మంచి పౌష్టికాహారం తీసుకుని పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. విద్యార్థినీ విద్యార్థులకు చౌదరి సతీష్ శుభాకాంక్షలు తెలిపారు. పీఎస్ఎన్ఎంహెచ్ స్కూల్ ఏటా మంచి ఫలితాలు సాధిస్తోందని, ప్రతిభకు చిరునామా ఈ పాఠశాల అని ప్రశంసించారు. ఎందరెందరో ఇక్కడి నుంచే వెళ్లి విజేతలుగా నిలిచారు అని గుర్తుచేశారు. జీవితంలో ఉన్నత ఆశయాల సాధనకు ప్రతిఒక్కరూ క షి చేయాలని కోరారు. మంచి పుస్తకం మంచి స్నేహితుడు అని చెబుతూ, ఉత్తమ గుణాలను పెంపొందించుకునేందుకు అవే ఎంతగానో సహాయపడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో పీఎస్ఎన్ఎంహెచ్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు సదాశివుని శంకరరావు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

జన్మభూమి మా ఊరు కార్యక్రమం



(మనంప్రతినిధి, శ్రీకాకుళం): జన్మభూమి మా ఊరు కార్యక్ర మమ నిఐటిఎంఎ డాక్టర్ ప్రవీ ంల, మండల ప్రత్యేకాహా నితులు ముప్పిడి సురేష్ అన్నారు. శనివారం మండలంలో గొవింద పుర, కొత్తకోట, అదపాక గ్రామ పంచాయతీల్లో జన్మభూమి మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. అనంతరం పంచాయతీలో ఉన్న అంగన్‌వాడీ,రేషన్ సరుకులు పంపిణీ,విద్య,వైద్యం,మంచినీటి సదుపాయం తదితరవాటి పనితీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కొత్తగా వచ్చిన రేషన్‌కారుల్లు,ఫించన్‌లు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాహనితులు ముప్పిడి సురేష్, తాహశీల్దార్ సుధాసాగర్, ఎంపిడివో ఎం కిరణ్‌కుమార్, ఎఇ ఆర్ అప్పారావు, ఎంపిపి ప్రతినిధి మీసాల రమణశాంతమ్మ, జెడ్పిటీసీ ప్రతినిధి పిన్నింటి మధుబాబుశ్రీదేవి, ఎంపీసీ చైర్మన్ ఇనపకుర్తి తోటయ్యదొర ,పలువురు అధికారులు పాల్గొన్నారు.

జీవన భద్రతకే పెద్దపీట

జన్మభూమిమా ఊరుకార్యక్రమంలో ప్రభుత్వవిప్ కూన రవికుమార్

ఆమదాలవలస,మనంప్రతినిధి: స్వతంత్ర భారతావని లో పేదరికం అంతరించలేదని,దీనివల్ల తమ ప్రభుత్వం పేదరిక నిర్మూలనతో పాటు మానవ జీవన భద్రతకు పెద్దపీటవేస్తూందని ప్రభుత్వవిప్ కూన రవికుమార్ అన్నారు.శనివారం ఆమదాలవలస మండల పరిధిలో గలకొర్లకోట లో జన్మభూమిమాఊరు కార్యక్రమాలను విప్ నిర్వహించారు.ఈ సంధర్బంగా పాల్గోన్న ఆయన మాట్లాడుతూ తమప్రభుత్వంవ్వ ద్దులు,వి తంతవు లు,దివ్యాంగులు,కళాకారుల జీవన మన గడను దృష్టిలో ఉంచుకొని జీవనోపాది మెరుగుపడేందుకు జీవన భద్రత కోసం ఎన్‌టిఆర్ భరోసా ప్రవేశపెట్టారని,వీటితో పాటు ఆహారభద్ర త,చంద్రన్న భీమా,విద్యుత్‌భద్రత దీపపథకం ,తాగునీటి, గృహభద్రత,ఆత్మగౌరవం, ఆరోగ్య,విద్యాభద్ర త,ఇంటింటపశుపంపద,ఉపాది,ఉద్యోగ, శాంతి భద్రతలతో పాటు సమాచార సాంకేతిక విజ్ఞానం తోపాటు ప్రతీ కుటుంబం ఆర్ధికంగా నిలదొక్కు కోనేందుకు కనీస ఆదాయం పదివేలురుపాయలు సమకూరేల ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రణాళికలు తయారుచేసారని తెలిపారు.రానున్న కాలంలో మరింత పురోగతి,ప్రగతిసాదించేందుకు కృషిచేస్తూన్నారని వివరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్‌పిపిప్రతినిధి.తమ్మినేని చంద్రశేఖర్,జిల్లా టిడిపి మహిళా విభాగం అధ్యక్షురాలుమెట్ట సుజాత,సర్పంచులు సనపల అన్నపూర్ణమ్మ, కోట వెంకటరమణ,నీటిసంఘం ధ్యక్షులు సనపల డిల్లీశ్వరరావు,మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు అన్నెపు బాస్కరరావు,రాష్ట్ర కనీసవేతన సంఘం బోర్డుసభ్యులు కోట గోవిందరావు ,ఎమ్‌పిడివో హబీబ్ ,నాయకులు పాల్గొన్నారు.

''సమస్యల పరిష్కారానికే జన్మభూమి మావూరు''

(జలుమూరు మనం ప్రతినిధి): ప్రజాసమస్యలు పరిష్కరించడానికే ప్రభుత్వం జన్మభూమి మా ఊరు కార్యక్రమం చేపడుతున్నట్లు మండల ప్రత్యేకాధికారి, మరియు జిల్లా విద్యాశాఖాధికారి ఎం. సాయిరాం అన్నారు. శనివారం కూర్మనాధపురం, రామయ్య వలస, మర్రివలస, నగరికటకం పంచాయతీలలో సర్పంచ్‌లు అధ్యక్షతన జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరేంగా కూర్మనాధపురం గ్రామంలో ఆయన మాట్లాడుతూ అర్హతగల పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేవిధంగా చర్యలు చేపడుతున్నామన్నారు.ఎటువంటి సమస్యలు ఉన్నా తమ ద ష్టికి తీసుకురావాలని అన్నారు. గ్రామాలలో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకుని వాడుకోవాలని సూచించారు.అనంతరం ఆయా పంచాయతీలలో చంద్రన్న సంక్రాంతి కానుకలు, చంద్రన్న బీమా పత్రాలు, చంద్రన్న స్కాలర్షిప్ చెక్కులు, పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో నిర్మాణాలు చేపడుతున్నారు వ్యక్తిగత మరుగుదొడ్లను ఆయన పరిశీలించారు ఆరుబయట మల విసర్జన ద్వారా కలుగు అనార్థాలపై ప్రజలకు అవగాహన కల్పించి మరుగుదొడ్డి నిర్మాణం చేపట్టాలని సూచించారు.



ప్రతి ఒక్కరు మరుగుదొడ్డి నిర్మించుకుని చెంబు సంస్క తికి చమరగీతం పాడాలని ఎంపీడీవో పదాల వాసుదేవరావు అన్నారు. శనివారం సాయంత్రం కూర్మనాధపురం గ్రామంలో చెంబుకు శవయాత్ర జరిపి పాతిపెట్టారు. అదేవిధంగా శ్రీముఖలింగం గ్రామంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు చెంబుకు శవయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు నల బారిక రామలక్ష్మి, శిమ్మ గరికమ్మ, బగ్గు సత్యవతి, భేరి ప్రసాదరావు జన్మభూమి కమిటీ అధ్యక్షుడు బగ్గు గోవిందరావు, ఎంపీడీవో పడాల వాసుదేవరావు, తాసిల్దారు ప్రవల్లిక ప్రియ, రెవెన్యూ పరిశీలకులు త్యాగరాజు, చిన్నారావు, నాయకులు బగ్గు లక్ష్మణరావు, బాల, ఇతర మండలస్థాయి అధికారులు, గ్రామ స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

పోలవరం ప్రాజెక్టు సాధించి తీరతాము



పాయకరావుపేట మనం న్యూస్: కదిలి ంది కాంగ్రెస్ పార్టీ సాధించి తీరతాము పోలవరం ప్రాజెక్టునని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జగతా శ్రీను పేర్కొన్నారు. ఈమేరకు స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఆయన విలేఖరులతో మాట్లాడుతూ 2018 19 నాటికి పోలవరం ప్రోజెక్టు పనులు అన్ని పూర్తి చేయాలని అలాగే రాష్ట్రానికి ఆర్థిక భారం లేకుండా కేంద్రమే పోలవరాన్ని పూర్తి చేయాలని భూమిని కొల్పోయిన రెతులకు న్యాయం చేయాలని పోలవరం ప్రోజెక్టు పేనులలో నాణ్యత పాటించాలని పార్టీ పి.సి.సి సభ్యులు రఘువీరారెడ్డి నేడు తూర్పుగోదావరి జిల్లా దవళేశ్వరం నుండి కాంగ్రెస్ మహాపాదయాత్ర విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. తద్వారా ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవాన్ని సాధిస్తుందని ఈ సందర్బంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టణ అధ్యక్షులు చిక్కాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి మా ఊరు కార్యక్రమం

పాయకరావుపేట మనం న్యూస్: మండలానికి చెందిన గుంటపల్లి గ్రామంలో అధికారులు జన్మభూమి మా ఊరు కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల వద్ద నుండి అనేక సమస్యలను వినతి పత్రాల రూపంలో అధికారులు స్వీకరించారు. అలగే నామవరం నుండి గుంటపల్లి వెళ్ళే రోడ్డు పాడెపోయిందని దానిని పునరుద్ధించాలని మంచి నీరు గుంటపల్లి గ్రామానికి మంగవరం నుండి వస్తున్నాయని ఇవి రోడ్డు ప్రక్కగుండా రెండు కిలోమీటర్ల దూరం నుండి వస్తున్నాయన్నారు. అలాగే గ్రామానికి విద్యుత్తు సక్రమంగా అందటం లేదని ఓల్టేజ్ ప్రాబ్లమ్ వస్తుందని ఎన్ని సార్లు ఇ.ఓ శ్రీనివాసరావుకు తెలియజేసినా పట్టించుకోలేదని నాయకులు గెద్దం బుజ్జి అధికారులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తాహశీల్దార్ పాండురంగారెడ్డి ఆయా శాఖల అధికారులు, పంచాయితీ కార్యదర్శి మూర్తి ఎం.పి.టి.సి సభ్యులుపాల్గొన్నారు.

అభివృద్ధి బాటలో ఇచ్ఛాపురం



(ఇఛ్ఛాపురం మనం ప్రతినిది) : శనివారం 10,11,వార్డ్ లలో జరుగు జన్మభూమి మా ఊరు కార్యక్రమం జరిగినది.ఈ కార్యక్రమం లో చంద్రన్న బాండ్ ల, ట్రై సైకిల్ ల పంపిణీ జరిగినది .ఈ కార్యక్రమం లో ఎం ఎల్ ఏ అశోక్ మాట్లాడుతూ 4 వ తేదీన సీ ఎం ప్రోగ్రాం విజయవంతం గా సాగినందుకు సంతోషం వ్యక్తం చేసారు.67 వయసులో కూడా రాష్ట్ర అభివ ద్ధికి నిరంతరం మన ముఖ్యమంత్రి పాటుపడుతున్నారని తెలిపారు.అదేవిధంగా మన నియోజక వర్గం అభివ ద్ధికై జీ ఓ నంబర్ 13 తో 37 లక్షల ఖర్చు తో సోంపేట నుండి ఈదుపురం వరకు రోడ్డు సౌకర్యం కొరకు,7 కోట్లు తో బూర్జపాడు రోడ్డు అదేవిధంగా ఆర్థిక వనరులను మెరుగు పరుచుటకు 40 కోట్ల రూపాయిలను సేక్షన్ చేయించారు.మన ప్రాంత కిడ్నీ వ్యాధిగ్రస్తులకు దగ్గర్లోనే డయాలసిస్ సెంటర్ ని ఏర్పాటు చేయడం జరిగింది.కొట్టగా కొబ్బరి రైతులకు కొరకు వేల్యూ ఎడిషన్ ఆప్ కోకోనట్ పార్క్ ను ఏర్పాటు కొరకు స్థల పరిశీలన జరుగుతుంది అని తెలియజేసారు.అలాగే మత్స్య కారుల కొరకు కోల్డ్ స్టోరేజ్ ను ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయని తెలిపారు.నిరుద్యోగ సమస్య ఎక్కువగా ఉన్నందున దానిని తగ్గించి ఉపాధి అవకాశాలు కల్పించుటకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమం లో కాళ్ళ ధర్మారావు, కౌన్సిలర్ ఆశి మినకుమారి,బుద్దాలనిర్మాలరెడ్డి, నందికి జానీ,ఆశి బాలయ్య,ఆశి తులసయ్య ,చాట్ల లోహిదాస్ ,బత్తిన క్రిష?య్య తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణా బాధ్యత అధికారులదే

ఎమ్మెల్యే. కిడారి



డుంబ్రిగుడ, మనం న్యూస్: స్వచ్ఛాభరత్ కార్యక్రమంకింద రాష్ట ప్రభుత్వం అమలుచ ేస్తున్న మరుగుదొడ్ల నిర్మాణ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా జరుగు తుందని అరుకు లోయ శాశనసభ్యులు ,రాష్ట్ర చీఫ్‌విప్ కిడారి శర్వేశ్వరరావు తెలిపారు. మండలంలో గురువారం గుంటసీమ పంచాయితీలో నిర్వహించిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ఆయన పాల్గోన్నారు. ఈసంద్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతు పరిశరాల పరిశుభ్రతపై గిరిజనుఉలు అవగాహన కలిగిఉండాల న్నారు. అరుబయట మలవిశర్జన చేయకుడా ప్రతీఒక్కరు మరుగుదొ డ్లు నిర్మించుకోవాలని సూచించారు. ఏజన్సీలో ప్రతీఇంటికి మరుగుదొడ్లు నిర్మించేభాద్యత స్దానిక అధికారులపై ఉందన్నారు. ఈకార్యక్రమాన్ని మెక్కుబడిగా చేపట్టే అధికారులపై చర్యలు తప్పవన్నారు. గిరిజనులు కుడా తమఇంటికి మరుగుదొడ్డి తప్పనిసరిగా ఉండేవిధంగా చూసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి ఆధేశలుమేరకు రానున్న ఆరుమాసాల్లో అరుకు నిమేజక వర్గంపరిధిలో నూరుశాతం మరుగుదోడ్లనిర్మాణాలను పూర్తిచేయడా నికి ముందుకు పోతున్నామని తెలిపారు.అలాగే గతజన్మభూమి కార్యకమంలో వచ్చిన అర్జీల పరిష్కారం ఎంతవరకు వచ్చిందనే విషయం అయామండల అధికారులతో చర్చిస్తునమన్నారు. ప్రస్తుత జన్మభూమిలో వచ్చిన ధరఖాస్తుల పరిష్కారమై త్వరితగతిన నిరాణయాలు తీసుకుంటామని పేర్కోన్నారు.మరుగుడొడ్ల నిర్మిణాల బిల్లులు చెల్లిపులో అవకతవకలపై ఎమ్మెల్యేకు పిర్యాదులు. మండలంలో అయాపంచాయితీల్లో నిర్మించిన మరుగుడొడ్ల నిర్మాణా ల బిల్లుల చెల్లింపు అవకతవకలు జరిగాయని పలువురు గిరిజనులు ఎమ్మెల్యేకు పిర్యాదులు చేసారు. ఈవిషయమై ఆయన స్పందిస్తు అటువంటివారిపై క్రిమినల్ కేసులు పెడతామని హమినిచ్చారు. ఈకార్యక్రమంలో అధికారులు గిరిజననులు పాల్గోన్నారు.

చలి పంజా





మనం ప్రతినిధిరాజాం : వాతావరణంలో నెలకొన్న మార్పులు ప్రభావంతో రాజాం పరిసర ప్రజానికం అల్లాడిపోతున్నారు.రాత్రి వేళల్లో ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గుముఖం పట్టడంతో చలిపులి విజృంబిస్తుంది.ఒక్క ముక్కలో చెప్పాలంటే చలి వణికిస్తోంది.గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు .ముఖ్యంగా రాత్రి సమయంలలో ఈదురు గాలులుతో పాటు చలి తీవ్రత విజృంబిస్తుతండటంతో చిన్నారుల ు,వృద్దులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు.పట్టణ పరిసర ప్రాంతాల్లో అత్యల్పంగా 17డిగ్రీల ఉష్ణోగ్రత అత్యదికంగా 33 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతున్నాయి.దీంతో చలి ప్రభావం అధికంగా ఉండటంతో ప్రజలు బయటకు వెళ్ళాలంటే బీతిల్లే పరిస్థితులు నెలకొన్నాయి.ఇప్పుడే ఇలా ఉంటే రానున్న నెల రోజులు పాటు చలి ప్రభావం ఎలా ఉంటుందో తులుచుకుంటూ ప్రజలు బెంబేలెత్తుతున్నారు.ఉదయం 11 గంటలు వరకు చలి ప్రభావం తగ్గకపోవడం..సాయం సమయంలో 6 గంటలకే మంచు తాకిడి పెరగటంతో ప్రజలు చలికి వణికిపోతున్నారు.ఉదయం పూట పొగ మంచు దుప్పటిలా కప్పేయడంతో ఇంటి నుండి బయటకు వెళ్ళేందుకు ప్రజలు సాహసించడం లేదు.ఉదయం వేళలో పాతశాలలకు వెళ్ళే చిన్నారులు,పాలు,కూరగాయలువిక్రయించేవారు,,వ ృద్దులు పరిస్థితి దయనీయంగా మారింది.చలి ప్రభావంతో శాసకోశ,చర్మసంబంద వ్యాదులు,విషజ్వరాలు,జలుబు,దగ్గు,గొంతు నొప్పి వంటి సమస్యలు ప్రజలను పట్టిపీడిస్తున్నాయి.సాయంత్రం 6గంటల సమయంలలో ఇళ్ళకు చేరుకునే వారు మరునాడు ఉదయం సూర్యోదయం కానంత వరకు ఎవ్వరు బయటకు రావడం లేదు.చలి నుండి రక్షణపొందేదుకు కొందరు చలిమంటలు వేసుకోగా,మరి కొందరు ఉన్ని దుస్తులు దరిస్తూ చలి నుండి రక్షణ పొందుతున్నారు.చలి ప్రభావం నుండి చర్మాన్ని రక్షించుకునేందుకు కాళ్ళు చేతులు పగలకుండా ఉండేందుకు కోల్డ్ క్రీములను వాడుతున్నారు.రెక్కాడితే గాని డొక్కాడని వారు చలిలో గజగజా వణుకుతూ తమ దైనందిన కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూ అవస్థలు పడుతున్నారు.ఏది ఏమైనప్పటికీ చలి ప్రభావం దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.

పేదలకు న్యాయ సహాయం అందించాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి నిర్మలాగీతాంబ



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి నిర్మలాగీతాంబ

(మనం ప్రతినిధి శ్రీకాకుళం) జిల్లాలోని నిరుపేదలకు ఉచిత న్యాయ సహాయం అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు వి.బి. నిర్మలాగీతాంబ ప్యానల్ లాయర్లకు సూచించారు. శనివారం ఉదయం జిల్లా న్యాయస్థానంలో ప్యానల్ లాయర్ల రెండు రోజుల శిక్షణ కార్యక్రమం జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసారు. అనంతరం మాట్లాడుతూ కేంద్ర మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు శిక్షణా కార్యక్రమాలను నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణలో అనుభవం గల మాస్టర్ ట్రైనీలతో ప్యానల్ లాయర్లకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ పొందిన లాయర్లు తమ ప్రాంతాల్లోని వారికి న్యాయ సహాయాన్ని అ ందించాలనీ, ముఖ్యంగా జిల్లాలోని నిరుపేద ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందేలా చూడాలని సూచించారు. న్యాయవాదులకు ప్రత్యేకంగా శిక్షణ అవసరం లేదని, అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సేవలు గురించి చాలా మందికి అవగాహన లేదని, వాటి గురించి పూర్తిగా తెలియజేయాల్సిన బాధ్యత ప్యానల్ లాయర్లపై ఉందని గుర్తుచేసారు. అంతే కాకుండా శిక్షణ కార్యక్రమం ద్వారా న్యాయవాదులు తెలియని విషయాలు గురించి పూర్తిస్థాయిలో తెలుసుకోవచ్చని అందుకు శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. గతంలో ఇటువంటి శిక్షణ తరగతులను నిర్వహించడం జరిగిందని, తద్వారా ప్యానల్ లాయర్లు గ్రామీణ ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందించగలిగారన్నారు. అదే స్ఫూర్తితో ప్రస్తుతం శిక్షణ పొందుతున్న లాయర్లందరూ నిరుపేద ప్రజలకు న్యాయసహాయం, సలహాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె. శ్యామలా దేవి మాట్లాడుతూ ప్యానల్ లాయర్లకు రెండు రోజులపాటు శిక్షణ ఉంటుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి పూర్తిస్థాయిలో ప్యానల్ లాయర్లు హాజరై విజయవంతంచేయాలని , శిక్షణలో పలు న్యాయ సంబంధిత అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. శిక్షణ అనంతరం నిరుపేదలకు న్యాయ సహాయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎ. సత్యన్నారాయణ, విశాఖపట్నం ఎలూరు నుండి వచ్చిన మాస్టర్ ట్రైనీలు, ఆర్. శ్రీనివాసరావు, టి. సుబ్బారావు శ్రీకాకుళం, ఆమదాలవలస, ఇచ్ఛాపురం, కోటబొమ్మాళి, నరసన్నపేట, పాలకొండ, పలాస, పాతపట్నం, రాజాం, మరియు సోంపేట నుంచి వచ్చిన ప్యానల్ లాయర్లు తదితరులు పాల్గొన్నారు.

సుడిగాలి పర్యటనలో మృణాళిని

చీపురుపల్లి, మనం న్యూస్: ప్రతిపేదవాడికి సంక్షేమ ఫలాలు అందేలా ప్రభుత్వ సంకల్పముతో ఉందని ఎమ్మెల్యే కిమిడి మృణాళిని అన్నారు. శనివారం చీపురుపల్లి పంచాయితీలో ఐదవ జన్మభూమి మన భాగంగా సుడిగాలి పర్యటన చేసారు.ఈ సందర్భంగా విజియరాంపురం ,రెడ్డిపేట ఆకులపేట గ్రామాల్లో 60 లక్షల నిధులతో ,జి అగ్రహారంలో 20 లక్షలతో నిధులతో నిర్మించిన సులభ కాంప్లేక్స్‌ని ప్రారంభించారు. గ్రామీణ విద్యుత్త్ సహకార సంఘంకి సామాలు భద్రపరిచే గోడౌన్ 27 లక్షలు, సెక్షన్ ఆఫీసు కార్యాలయంకి 25 లక్షలుతో నిర్మించడానికి సంకుస్థాపన చేసారు. అనంతరం పంచాయితీ కార్యాలయం ఆవరణలో జరిగిన జన్మభూమి మన ఊరు సభలో ఆమె ప్రసంగించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేరుగా ప్రజల్లోకి వెల్లి వారి సమస్యలు తెలుసుకొని ప్రభుత్వాని నివేదించి సమస్యలు తీర్చాలని అన్నారు. గత ప్రభుత్వన 200 ఇచ్చిన పింఛనులు ఐదు రేట్లు పెంచామని అన్నారు. ప్రతి పేదవాడు క్రిస్టమస్,సంక్రాంతి పండుగలు ఆనందముగా చేసుకోవాలని చంద్రన్న కానుక ఇస్తున్నామని అన్నారు. చంద్రన్న బీమా పధకం కుటుంబ పెద్ద చనిపోతే 2 లక్షలు ఇవ్వడముతో ఆ కుటుంబానికి ఎంతో ఓదార్పు అని అన్నారు. సంక్షేమ ఫలాలు ప్రజలకు అందించడములో అధికారులు శత శాతములో పనిచెయ్యాలని ముఖ్యమంత్రి ఇచ్చిన ఆదేశాల అనుగుణంగా అధికారులు కూడా బాగానే పని చేస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమములో నూతనంగా వచ్చిన సంక్షేమ పధకాలు ఆమె చేతుల మీదుగా అందజేసారు. అనంతరం 20 మంది గర్భిణీలకు సీమంతాలు చేసారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ మీసాల వరహాలనాయుడు, ఎంపీపీ రౌతు కాంతమ్మ,ఆర్ఇసీఎస్ చైర్మన్ దన్నాన రామచంద్రుడు, టీడీపీ నాయకులు త్రిమూర్తులు రాజు, రౌతు కామునాయుడు, డిఆర్‌డీఏ పీడీ, నోడల్ ఆఫీసర్ సుబ్బారావు, వెలుగు కోఆర్డినేటర్ రాజేశ్వరి, ఎంపీడీవో రామకృష్ణ, తహశీల్దార్ ముక్తేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యం

ప్రభుత్వ పథకాలను సద్వినియోగంచేసుకోవాలి

జన్మభూమి మాఊరుకార్యక్రమంలో ఎమ్మెల్యే





మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి

(మనం ప్రతినిధి శ్రీకాకుళం) ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తెలుగుదేశం ప్రభుత్వం , రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలన అందిస్తున్నారని ఆదిశగానే ఆనేక సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన పేదవారికి అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి స్పష్టంచేసారు. ఐదవ విడతజన్మభూమి కార్యక్రమంలో భాగంగా నగర పాలక సంస్థ పరిధిలోగల 25,22,,27,42,,31,,33, డివిజన్‌లలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. నగర పాలక సంస్థ పరిధిలో ఇప్పటికే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ప్రజల అకాంక్షలకు తగ్గట్టు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను రూపొందిస్తూ వాటిని పంపిణి చేస్తున్నామన్నారు. రేషన్‌కార్డులు, పింఛన్లు, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పట్టకీ ప్రతి నెల లబ్దిదారులకు అందించి వారిని కుటుంబ పెద్దగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదుకుంటున్నారని మహిళలను సైతం అన్ని రంగాల్లో ప్రగతి సాధించేలా వారి ఆర్థిక సాధికారతకు కృషిచేస్తున్నారన్నారు. పది రోజులపాటు నిర్వహించే జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని అంతా సద్వినియోగంచేసుకోవాలని ప్రజల చెంతకు పాలన అందించేందుకు అధికార యంత్రాంగాన్ని ప్రజల ముంగిటకే తెచ్చి వారి సమస్యలను తక్షణ పరిష్కారానికి కృషిచేయడం జరుగుతుందని వివరించారు. నగర టీడీపీ అధ్యక్షుడు మాదారపు వెంకటేష్ మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పట్టకీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్ని వర్గాలకు ప్రయోజనం కలిగించేలా రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి వారికి ప్రభుత్వ పథకాలను అందజేయడం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు చంద్రన్న కానుకలు, పింఛన్లు, పలువురికి సామూహిక శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రసాన చేసి బాలామృతాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జులు తెలుగునాగరత్నం, ఉంగటి రమణ, గుమ్మానాగరాజు, బరాటం గుప్తా, చిట్టి నాగభూషణం , ఎస్.వి.రమణమాదిగ, చిట్టి నాగభూషణం , ముద్దాడ కృష్ణమూర్తి నాయుడు, పాండ్రంకి శంకర్, సాతు, గంగు నాగేశ్వరరావు, గుత్తుచిన్నారావు, గుమ్మా రఘు, రామశాస్త్రి, టి.వి.రమణమూర్తి, వి. కిరణ్, సూరిబాబు, ఎద్ది భరణికుమార్, సుభాష్ చౌదరి, కవిత, కొర్ను నాగార్జున ప్రతాప్, ఎన్.విజయ, కె. లక్ష్మీ, రామారావు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

యువత భారతదేశ ఆర్థికాభివృద్ధికి పాటు పడాలి





అనకాపల్లి, మనం న్యూస్ : యువత భారతదేశ ఆర్థికాభివృద్ధికి పాటు పడాలని ఏపీ ఇన్నోవేటివ్ టెక్నాలజీస్ సీఈవో, ఏపీ హయ్యర్ ఎద్యుకేషన్ కౌన్సిల్ వైస్ చైర్‌పర్సన్ ప్రొఫెసర్ డాక్టర్ వల్లికుమారి అన్నారు. స్థానిక డైట్ కళాశాలలో రెండు రోజుల పాటు జరుగనున్న డైట్ ఉత్సవ్ 2018 కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. దేశంలో యువత శాతం ఎక్కువగా ఉందన్నారు. వారు తమ పరిజ్ఞానాన్ని పెంచుకుని విదేశాలకు పోకుండా ఇక్కడే పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. మనది వ్యవసాయ ఆధారిత దేశం కనుక రైతులకు కావాల్సిన టెక్నాలజీని అందించి దేశ ఆర్థికాభివృద్ధికి సహకరించాలని అన్నారు. దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి. కేశవరావు మాట్లాడుతూ విద్యార్థులు కలలు కనడం కాదని వాటిని సాకారం చేసుకోవాలని అన్నారు. మనకున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల కరస్పాండెంట్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ కళాశాల స్థాపించి 11 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా ఈ ఉత్సవ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కళాశాల ప్రాస్తనం శారదా ఎడ్యుకే షనల్ ట్రస్టు నుంచి ప్రారంభమైందని అన్నారు. కళాశాలలో తాము సాఫ్ట్‌వేర్ ను ప్రారంభించడం జరిగిం దని, దీని ద్వారా స్టూడెంట్స్ సంబం ధించిన సమగ్ర సమాచారం పేరెంట్స్‌కు అందుతుందని అన్నారు. కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ కె.అమ రేంద్ర కాలేజీ స్థాపించిన నటానుండి నేటి వరకూ జరిగిన అభివృద్ధిని వివరించారు. తమ కళాశాల బెస్ట్ కళాశాలగా రాష్ట్రప్రభుత్వంచే గుర్తింపు పొందిందని అన్నారు. అనంతరం కళాశాల పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను తెలియచేశారు. ఉత్సవ్‌లో విద్యార్థులచే ప్రదర్శింపబడిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం విద్యార్థులకు బహుమతుల ప్రధానం కార్యష్ట్రక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ విబాగాధిపతులు, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

నేటినుండి నాకౌట్ దశకు సౌత్ జోన్ క్రికెట్ పోటీలు

భీమునిపట్నం, మనంన్యూస్: భీమిలీ మండలం, దాకమర్రి రఘు విద్యా సంస్థలు, ఆంధ్ర విశ్వవిద్యాలయం సంయుక్తంగా నిర్వహిస్తున్న సౌత్ జోన్ అంతర్ విశ్వ విద్యాలయాల బాలుర క్రికెట్ పోటీలు నేటినుండి నాకౌట్ దశకు చేరుకున్నాయి. ఇకనుండి రారీగా జరగబోవు క్రికెట్ పోటీలకు 98 విశ్వ విద్యాలయాల నుండి సుమారు 1800 మంది విద్యార్థులు, 5 రాష్ట్రాల నుండి మరియు యానాం కేంద్ర పాలిత ప్రాంతం నుండి పాల్గొన్నారు. జనవరి 3 వ తేదీనుండి 12 వరకు జరుగుతున్న క్రికెట్ పోటీలకు 49 విశ్వ విద్యాలయాల ప్రతినిధులకు, 1000 మంది విద్యార్థులకు రఘు విద్యా సంస్థలలో వసతి మరియు రవాణా సౌకర్యం ఏర్పాటు చేస్తున్నారు. ఈ పోటీలను రఘు విద్యా సంస్థల చైర్మన్ కలిదిండి రఘు పర్యవేక్షణలో నిర్విరామంగా జరుగుతున్నాయి. ఈ పోటీల్లో ప్రధమ, ద్వితీయ స్థానాలు పొందిన క్రికెట్ జట్టు ఆల్ ఇండియా ఇంటర్ జోనల్ పోటీలో నేరుగా పాల్గొంటాయి.

నేడు 5కె రన్

(మనం న్యూస్ శ్రీకాకుళం రూరల్) శ్రీకాకుళం రూరల్ మండలం పెద్దపాడు పంచాయితీలో జన్మభూమిలో భాగంగా ఐదు కిలోమీటర్ల పరుగు పందెం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ బి. శైలజా తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ఆదేశాలు మేరకు జన్మభూమి కార్యక్రమంలో స్థానిక యువకులును ప్రోత్సహించేందుకు ఆదివారం ఉదయం 6గంటలకు స్థానిక రామలక్ష్మణ జంక్షన్‌కుచేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జి. కృష్ణారావు, పర్యవేక్షించనున్నట్లుతెలిపారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి హాజరవుతున్నట్లు తెలిపారు.

విద్యార్థులు సెల్ ఫోన్ వద్దు పుస్తకాలు కొనివ్వండి



(ఇఛ్ఛాపురం మనం ప్రతినిధి): తల్లిదండ్రులు పిల్లలకు సెల్ ఫోన్ కొని ఇవ్వొద్దు మంచి పుస్తకాలూ కొనివ్వండి అంటూ ఎం ఎల్ ఏ బెందాలం అశోక్ స్థానిక ప్రభుత్వ ఉమెన్స్ కళాశాల లో 18 వార్షికోత్సవ లో మాట్లాడారు.ఉన్నతముగా ఎదగడానికి పది శాతం అదష్టం అయితె తొంబై శాతం కషి చేయలసిందే అని పలికారు.ప్రభుత్వ కాలేజీలు చాల దీనస్థితిలో ఉన్నాయని,ఈ వయసు గల అమ్మాయిలను ఇంకా నేలపై కూర్చోపెట్టకండి అని అధ్యాపక బందాన్ని సూచించారు.బాల్యవివాహాలు ఇంకా ఎక్కువగా మన ఇచ్చాపురం లోనే జరుగుతున్నాయని,అది తగ్గాలని తెలియజే సారు.వచ్చే వార్షికోత్సవం కొత్త భవనం లో జరుపుకోవడానికి నా ప్రయత్నం చేస్తానికి మాట్లాడారు.మరియు మున్సిపల్ చైర్ పర్సన్ పిలక రాజలక్ష్మీ మాట్లాడుతూ మహిళలు రాబోయే కాలము అన్ని రంగాలలో ఉండేందుకు నిరంతరం శ్రమించాలని మాట్లాడారు.జువాలజి చంద్రశేఖర్ మాట్లాడుతూ ల్యాబ్ సౌకర్యం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ వెంకట్ మోహన్ అధ్యక్షత వహించగా ఏ ఎం సీ చైర్మన్ సహదేవ్,జడ్ పీ టీ సీ లింగరాజ్, ఎట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు కే.ధర్మరావు, ఎం పీ పీ ఢిల్లిరావు,వార్డ్ కౌన్సిలర్ శ్రీనివాస్ సాహు,కౌన్సిలర్ లు నాగరాజ్ పాత్రో,సుభాష్ రౌళో ,సూపర్ మార్కెట్ చైర్మన్ కొండ శంకర్,బాకీ లక్ష్మీనారాయ ణ,ఆశి బలయ్యారెడ్డి ,బాలికొన్నత ప్రదనోపాధ్యాయురాలు నాగ వల్లి , బాయ్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ వ్ రమణ మూర్తి, బత్తిన క్రిష?య్య ,జనసేన రాజు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారానికి చర్యలు

విశాఖపట్నం, మనం న్యూస్ : జోన్1 6వ వార్డుకు చెందిన సమస్యలను పరిష్కరించనున్నట్లు కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. వివేకానందనగర్, వై.ఎల్.పి లేఅవుట్‌ను శనివారం ఆయన సందర్శించారు. డ్రెయిన్ క్లియరెన్స్ సక్రమంగా లేదని ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. రహదారి సమస్యలను స్దానిక రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వివరించగా కమిషనర్ విని, స్పందించారు. అనంతరం వై.ఎల్.పి లేఅవుట్ ప్రాంతంలో డ్రెయిన్ల అవసరంపై విజ్ఞప్తి చేయగా ఇప్పటికే టెండర్లు పిలిచామని, త్వరలో పనులు ప్రారంభించాలని పేర్కొన్నారు. రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల సమస్యలను విని పరిష్కారానికి చర్యలు తీసుకొంటున్నట్లు వివరించారు. ప్రజారోగ్యానికి భంగం కల్గించే విధంగా వ్యవహరిస్తే కఠినచర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. తొలుత పార్కు ప్రాంతాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు. పర్యటనలో జోనల్ కమిషనర్ సత్యవేణి, డి.ఇ. దిలీప్, ఏసిపి వెంకటేశ్వరరావు, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు జి.వీరభద్రరావు, అధ్యక్షులు యస్.యస్ నాయుడు పాల్గొన్నారు.

టిడిపి రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షుడిగా మద్దాల నియమాకం

మునగపాక మనం న్యూస్: తెలుగుదేశం పార్టీ అనుబంధ సంస్థ బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మద్దాల వీరునాయుడును నియమిస్తూ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కళా వెంకటరావు ఉత్తర్వులు జారీ చేశారు. మునగపాక మండలం సిరసపల్లికి చెందిన మద్దాల వీరునాయుడు మండలంలో ఉన్న పార్టీ కేడర్‌తో మంచి సంభందాలున్నాయి. నిరంతరం పార్టీకు సేవ చేసినందుకు పదవి వరించిందని కార్యకర్తల అభిప్రాయం. పార్టీలోను, స్ధానిక సంస్థలలో ఎన్నికై పలు సేవలు చేసి అంచెలు అంచెలుగా ఎదిగారు. నాగులాపల్లిలో జరిగిన కార్యక్రమంలో స్థానిక ఎమ్ఎల్ఏ, రూరల్ జిల్లా పార్టీ అధ్యక్షుడు పంచకర్ల రమేష్‌బాబు మద్దాలను ఘనంగా సత్కరించారు. ఇటు పార్టీకి అటు ప్రజలకు మద్దాల చేసిన సేవలను అధిష్టానం గుర్తించి, రాష్ట్ర పదవిలో నియమించిందని పంచకర్ల అన్నారు. అనంతరం మద్దాల వీరునాయుడు మాట్లాడుతూ పార్టీ అప్పగించిన మాధ్యతలను చిత్తశుద్దితో కృసిచేసి న్యాయం చేస్తానని, పదవిలో నియమించిన కళా వెంకటరావు, పంచకర్ల రమేష్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. మండలానికి చెందిన వివిధ గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

సమస్యల పరిష్కారానికే జన్మభూమి

మనంన్యూస్,హిరమండలం : సమస్యల పరిష్కారానికే జన్మభూమిమావూరు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని మండల ప్రత్యేకాధికారి లక్ష్మణరావు అన్నారు. శనివారం అక్కరాపల్లి,తుంగతంపర పంచాయితీ గ్రామాల్లో సర్పంచ్‌లు అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తుంగతంపర గ్రామంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకోవాలనే ఉద్యేశ్యంతో చంద్రబాబునాయుడు ఆరు రకాలైన సరుకులను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే అక్కరాపల్లి గ్రామంలో తహశీల్దార్ కాళీప్రసాదరావు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ మరుగుదొడ్లు వేగవంతంగా నిర్మించుకుంటే సకాలంలో బిల్లులు అందిస్తామన్నారు. అనంతరం చంద్రన్న కానుకలు,అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా సీమంత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి ప్రతినిధి లోలుగు లక్ష్మణరావు,ఎంపీడీవో వీరస్వామి,తహశీల్దార్ కాళీప్రసాదరావు, ఈవోపీఆర్డీ విజయలక్ష్మి,ఆర్‌డబ్లూయస్ జెఇ కళ్యాణ్‌రామ్,సర్పంచ్‌లు జి.సింహాచలం,సిహెచ్ పార్వతి,ప్రతినిధి శ్రీరామ్మూర్తి, ఏపీఎం సూరమ్మ,వ్యవసాయాధికారిగాయత్రి,ప్రజాప్రతినిధులు,మండలశాఖ అధికారులు పాల్గొన్నారు.

రేపే చందన దీక్షలు విరమణ

సింహాచలం మనం: శ్రీవరహానక్ష్మినృసింహస్వామివారి చందన దీక్షలు రేపే అనగా 08012018వ తేదీన పుష్యమాస బహుళ సప్తమి రోజున ఉదయం 8 గం॥ల నుండి రాజగోపురం ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో దీక్ష విరమణ జరుగును. ఖాళీ స్థలంలో యోగాశాలను నిర్మించి నృసింహ మెం పూర్ణాహుతి జరుపుతారు. అనంతరం పాంచ ఆగమ శాస్త్ర విధానాలతో శాంతి కళ్యాణాన్ని నిర్వహిస్తారు. ఆ తరువాత దీక్షదారుల నుండి ఇరుముడులను సేకరించి దీక్షను ముగింపు పలుకుతారు. దీక్షదారులు మొద ఉత్తర రాజగోపురం క్యూలైన్లు ప్రవేశించి స్వామివారిని ఇరుముడులలతో దర్శించుకొనిన తర్వాత దీక్ష విరమణ చేసుకుంటారని ఆలయ ఈవో కోడూరి రామచంద్రమోహన్ తెలియపరిచారు. దీక్షలు విరమణ సంబంధించి అన్ని ఎర్పాట్లు పూర్తి చేసారు. దీక్షదారులు ఇతర జిల్లాల నుండి ఎక్కువగా వస్తారు కనుక ఎటువంటి అవంతరాలు కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. క్యూలైన్లు ఏర్పాట్లు చేసారు. పాడేరు, చింతపల్లి, పెదబయలు, ముచింగ్‌పుట్, హుకుంపేట, కిలాగాడ తదితర ప్రాంతాలు ఎక్కువగా చందన దీక్షదారులు ఎక్కువగా వస్తారు. అందుచేత ముందుగా చందన పెరమాళ్ పీఠం గురుస్వామి సానబోయిన రాజు సుమారు వెయ్యిమందికి సింహాద్రి మఠం గురుస్వామి కసిరెడ్డి సురేంద్రస్వామి 1500 మంది దీక్షపరులు గోపాలపట్నం బంకు దగ్గర నుండి స్వామివారి కీర్తనలతో 07012018న సింహగిరికి చేరుకుంటారు. వారి అందరికి రెండు పీఠాల గురుస్వాములు ఏర్పాట్లు చేస్తున్నారు.

స్వామివారిని దర్శించుకున్న ప్రముఖులు

సింహాచలం మనం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరహానక్ష్మినృసింహస్వామివారిని అనకాపల్లి పార్లమెంటు సభ్యులు అవంతి శ్రీనివాసరావు, యలమంచిలి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు ప్రముఖ సంగీ దర్శకులు కోటి దంపతులు అదే విధంగా ఇటలీ దేశస్తులు, చెన్నై హైకోర్టు జడ్జి ఎస్. భాస్కరన్ దర్శించుకున్నారు. వారికి సాధర స్వాగం దేవస్థానం అధికారులు పలికి కప్పస్థంబాన్ని ఆలింగనం చేసుకుని చేడా మండపం చుట్టూ ప్రదక్షిణ చేసారు. అనంతరం వేద పండితులచే ఆశీర్వచనం పలికి స్వామివారి ప్రసాదం అందజేసారు.

ఘనంగా సి.పి.ఎస్ వార్షికోత్సవ వేడుకలు

ఉక్కునగరం,మనం న్యూస్ : ఉక్కునగరం సెక్టార్ – 11 లో గల చైతన్య పబ్లిక్ స్కూల్ లో పాఠశాల 23వ వార్షికోత్సవం శనివారం వేడుకగా జరిగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా రాష్ట్ర మానవనరుల అభివద్ధి శాఖా మాత్యులు గంటా శ్రీనివాసరావు పాల్గొని ప్రసంగించారు. చైతన్య పబ్లిక్ స్కూల్, శ్రీషి' వరల్డ్ స్కూల్ విద్యార్థులు ఆరోగ్య పరిరక్షణ కోసం అత్యంత శ్రద్ధ చూపడం హర్షణీయమన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే వారి భవిష్యత్ బాగుంటుందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పెందుర్తి, గాజువాక శాసన సభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి, పల్లా శ్రీనివాస్, పైడా విద్యాసంస్థల అధినేత పైడా క ష? ప్రసాద్, కేర్ ఎన్ గ్రో సి.ఈ.ఓ మరియు పాఠశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. కె.మేఘన, పాఠశాల డైరెక్టర్ పి.సుశీలా రాణి, శ్రీషి' వరల్డ్ స్కూల్ ప్రిన్సిపాల్ కె.శైలజ, చైతన్య పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ ఇ.చంద్రిక పాల్గొన్నారు.

వచ్చే ఏడాదికి అన్ని గ్రామాలకు శతశాతం సిసి రోడ్లు

–జిల్లా కలెక్టర్ వివేక్‌యాదవ్

విజయనగరం(ప్రతినిధి), మనం న్యూస్ : జిల్లాలో ఎన్‌ఆర్‌ఇజిఎస్, పంచాయతీ నిధులు, ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమం,14వ ఆర్ధిక సంఘం నిధులు వినియోగించి అనేక మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని జిల్లా కలెక్టర్ వివేక్‌యదవ్ పేర్కొన్నారు. వచ్చే ఏడాది నాటికి అన్ని గ్రామాలకు శతశాతం సీసీ రోడ్లు ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది 340 కిలో మీటర్లు సీసీ రోడ్లు పూర్తి చేయాలని ఆదేశించామన్నారు. శనివారం ఎస్.కోట మండలం కొత్త ఊరులో జరిగిన జన్మభూమి– మాఊరు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. జన్మభూమిలో 5వ రోజైన శనివారం మౌలిక సదుపాయాలు అనే అంశంపై కలెక్టర్ మాట్లాడుతూ జన్మభూమి ,తదితర కార్యక్రమాల ద్వారా ప్రజల నుండి సేకరించిన ఫిర్యాదులలో ఆర్ధికేతర ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామన్నారు. అదే విధంగా ఆర్ధిక సంబంధం ఫిర్యాదులపై తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ జన్మభూమిలో 5,094 రేషన్ కార్డులు కొత్తగా జారీ చేయడం జరిగిందని, 18వేల కొత్త పింఛన్లను మార్చి 1వ తేదీ నుండి అందజేస్తామని చెప్పారు. ఫిబ్రవరి 15వ తేదీ లోగా శతశాతం మరుగుదొడ్లను ఉద్యమ స్ఫూర్తితో పూర్తిచేసి జిల్లాను బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాగాగ తీర్చిదిద్దటానికి చేస్తున్న కృషిలో ప్రజలు,ప్రజాప్రతినిధులు,అధికారులు,సిబ్బంది,విద్యార్ధులు భాగస్వామ్యులై సహకరిస్తున్నందుకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేసారు. వ్యక్తిగత మరుగుదొడ్లకు స్థలంలేని వారికోసం టాయిలెట్లు,సామాజిక మరుగుదొడ్లు మంజూరు చేసామన్నారు. అదే విధంగా గ్రామాలలో పంచాయితీ భవనాలు, స్మశానవాటికలు అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఓడిఎఫ పూర్తిచేసి ఓడిఎఫ్ ప్లస్‌కు వెళ్లాల్సిన అవసరం ఉందన్న కలెక్టర్ ఓడిఎఫ్ ప్లస్ క్రింద గ్రామాలలో డోర్‌టు డోర్ చెత్తను సేకరించి డంపింగ్ యార్డులకు తరలించి ఎరువుగా మలచి అమ్మటం ద్వారా పంచాయతీలకు ఆదాయం సమకూర్చుకోవాలన్నారు. జిల్లాలో ఈ ఏడాది 590 అంగన్వాడీ కేంద్రాలకు భవనాలుమంజూరు చేసామని వాటిలో 250 పూర్తయ్యాయని కలెక్టర్ తెలిపారు. ఓడిఎఫ్‌లో దేశంలో చివరి స్థానంలో ఉన్నప్పటికీ ఈ రెండేళ్లలో అందరి సహకారంతో 20వ ర్యాంకు సాధించామన్నారు.

గిరిజన విశ్వవిద్యాలయం స్థల సేకరణలో భూములు కోల్పోయిన వారికి ఇంటి పట్టాతో పాటు వ్యవసాయ భూమిని కూడా అందజేసామన్నారు. 177 ఎకరాలు సేనకరించి కేంద్ర ప్రభుత్వానికి అప్పగించడం జరిగిందని, పార్లమెంట్ ఆమోదం పొంది విశ్వవిద్యాలయం నిర్మాణాలు ప్రారంభిస్తామనిచెప్పారు. ప్రతి నియోజకవర్గానికి ఎంఎస్‌ఎంఇ పార్కులు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తామన్నారు. స్థానిక శాసనసభ్యురాలు కోళ్ల లలితకుమారి మాట్లాడుతూ జన్మభూమిలో వినతులు పరిష్కరిస్తున్నప్పటికీ మిగిలిపోయిన కొన్ని పరిష్కరించాల్సి ఉందన్నారు. ప్రభుత్వానికి తోడుగా అధికారులు, ప్రజా ప్రతినిధులు జిల్లా స్థాయిలో ఎంతో మంది ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి నేరుగా ప్రజా సమస్యలు తెలుసుకోటానికి 1100 ఏర్పాటు చేసారన్నారు. ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో రూపాయికే కిలో బియ్యం,పింఛన్లు,చంద్రన్న సరుకులు,విద్య, పౌష్టికాహారం తదితర అంశాలకు కోట్లాది రూపాయిలు వెచ్చిస్తున్నారని వివరించి శాసనసభ్యులు నియోజకవర్గంలో రూ.50 లక్షలతో సీసీ రోడ్లు ఏర్పాటు చేసామన్నారు. ఓడిఎఫ క్రింద జిల్లా కలెక్టర్ చేస్తున్న విశేష కృషిని అభినందిస్తూ జిల్లా పేరును గిన్నిస్ బుక్‌లో వేయించటానికి కృషి చేస్తామన్నారు. ముందుగా కొత్త ఊరులో ఇంటింటికీ కుళాయి నీరును కలెక్టర్ ,శాసనసభ్యులు విడుదల చేసారు.జన్మభూమి కార్యక్రమంలో చిన్నారుల నాటిక, స్కిట్ తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వారిని అతిథులు అభినందించి సత్కరించారు. అదే విధంగా గ్రామంలో ముగ్గురు ఎన్‌ఆర్‌ఇజిఎస్ వేతనదారులు ఒక్క రోజు కూడా ఖాళీ లేకుండా 100 రోజుల పని దినాలను పూర్తి చేసినందుకు వారిని కూడా సత్కరించారు. ఈ జన్మభూమి కార్యక్రమంలో ఆర్డీవో జెవి.మురళీ ,మండల ప్రత్యేకాధికారి గణపతిరావు,జెడ్పీటీసీ రామలక్ష్మి, సర్పంచ్ జి.లక్ష్మి, ఎంపీడీవో,తహశీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

బిఎల్ నర్సింగరావు ఆశయాలను కొనసాగిద్దాం

–జిల్లా ఎస్పీ జి.పాలరాజు

విజయనగరంక్రైం, మనం న్యూస్ : దివంగత బిఎల్ నర్సింగరావు ఆశయాలను కొనసాగిద్దామని జిల్లా ఎస్పీ పాలరాజు అన్నారు. శనివారం పట్టణంలో ఒక ప్రైవేట్ హూటల్‌లో ఎంఆర్.న్యాయ కళాశాల వ్యవస్థాపక ప్రిన్సిపాల్ ,జిల్లా న్యాయ సహాయక సభ్యులు బిఎల్ నరసింగరావు సంస్మరణ సభ జరిగింది. ఈ సంస్మరణ సభకు జిల్లా ఎస్పీ జి.పాలరాజు హాజరయ్యారు. బిఎల్ నర్సింగరావు చిత్రపటానికి పూలమాలలు వేసి,పుష్పాలను సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జి.పాలరాజు మాట్లాడుతూ క్రమశిక్షణకు,మంచితనానికి మారుపేరు బిఎల్.నర్సింగరావు అనిఅన్నారు. నర్సింగరావు నేడు మన మధ్య లేనప్పటికీ ఈ సమాజానికి ఆయన చేసిన సేవలు ఎనలేనివన్నారు. తాను జిల్లాలో బాధ్యతలు చేపట్టినప్పుడు వృద్దుల కొరకు ఒక మ ంచి కార్యక్రమాన్ని ప్రారంభించాలని భావించినప్పుడు, అదే విధంగా కుటుంబ కలహాలను పరిష్కరించేందుకు ఫ్యామిలీ వెల్ఫేర్ కమిటీని ఏర్పాటు చేయాలనుకున్నప్పుడు తనకు నాకు నర్సింగరావు పేరును కొంతమంది సూచించారన్నారు. ఆయన వద్ద విద్యనభ్యసించిన ఎందరో విద్యార్ధులు నేడు దేవ,విదేశాల్లో పనిచేస్తూ,ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని ఆయన సేవలను కొనియాడారు. నేడు భౌతికంగా బిఎల్.నర్సింగరావు మన మధ్య లేనప్పటికీ వారి ఆశయాలను, లక్ష్యాలను మన మందరం కొనసాగించడమే మనము ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. జిల్లా న్యాయ సహాయ కేంద్రం కార్యదర్శి,సీనియర్ సివిల్ జడ్జి శ్రీహరి మాట్లాడుతూ లీగల్ సర్వీసు అధారిటీకి నర్సింగరావు చేసిన సేవలు చాలా విశిష్టమైనవన్నారు. ప్రతి ఒక్కరిని ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తూ,సంఘ సంస్కర్తగా అవసరమైన వారికి సహాయ,సహకారాలందించడంలో నర్సింగరావు ముందుండేవారన్నారు. పిటిసి ప్రిన్సిపల్ రాజా శిఖామణి మాట్లాడుతూ ఒక మంచి ఉన్నతమైన భావాలు,ఆశయాలు కలిగిన వ్యక్తి అని, కొన్ని వేల మంది ఆయన వద్ద విద్యనభ్యసించారని,ఉన్నత స్థాయిలో నిలిచారన్నారు.

ఈ సంస్మరణ సభలో అదనపు ఎస్పీ ఎవి.రమణ, వెంకటేశ్వరరావు, గేదెల రామ్మోహనరావు, ఎస్‌ఎస్‌ఎస్‌ఎస్ రాజు, బేతా నాగేశ్వరరావు,బేతా సురేష్,బేతా హరీష్,కుమార్తై శైలజ,కిరణ్మయి,మాధురి,కళ్యాణ శ్రీనివాస్ ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగ పరిశ్రమలను పరిరక్షించుకుంటాం

– ఏ.ఐ.టి.యు.సి జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్ జిత్ కౌర్

ఉక్కునగరం, మనం న్యూస్: విశాఖ స్టీల్ ప్లాంట్ లోని 10 శాతం వాటాలను విక్రయించాలనే కేంద్ర ప్రభుత్వ విధానాలను ఉద్యమాల ద్వారా అడ్డుకుంటామని ఏ.ఐ.టి.యు.సి జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్ జిత్ కౌర్ హెచ్చరించారు. ఉక్కునగరంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆమె మాట్లాడారు. కోట్లాది రూపాయలు నిఖర లాభాలు ఆర్జిస్తున్న విశాఖ ఉక్కును ప్రైవేట్ వ్యక్తులకు దారాదత్తం చేసేందుకే కేంద్రం కుట్రలు పన్నుతున్నదన్నారు. ఇప్పటికే దేశంలో అనేక ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటీకరించిందని అన్నారు. నవరత్న హెదా కలిగి 3.2 మిలియన్ టన్నుల సామర్థ్యం నుంచి 6.3 మిలియన్ టన్నుల సామర్ధ్యానికి చేరుకొని ఉక్కు ఉత్పత్తి , ప్రగతిలో కీలక భూమిక పోషిస్తున్న విశాఖ ఉక్కును ప్రైవేటీకరించడం దారుణమన్నారు. ఎన్నో ఉద్యమాలు పోరాటాల నేపథ్యంలో ఏర్పాటైన విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కాపాడుకోవడానికి ఎంతటి త్యాగానికైనా వెనుకాడమన్నారు. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ప్రభుత్వ రంగ పరిశ్రమల పట్లనిరంకుశ ధోరణి తో వ్యవహరిస్తున్నదని, కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ఉద్యమాల ద్వారా ఎండకడతామన్నారు. విలేకరుల సమావేశంలో ఉక్కు ఏ.ఐ.టి.యు.సి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.బోసుబాబు, డి.ఆదినారాయణ, నాయకులు జి.సోమన్న, ఎన్.మిశ్రా, కె.ఎస్.ఎన్ రావు, జె.రామక ష?, జయ, కె.రాజబాబు, దేముడు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్ధులకు బర్డ్స్ వితరణ

(మనం ప్రతినిధి శ్రీకాకుళం) నగర పాలక సంస్థ పరిధిలో పలు వీధుల్లో ఇంటి పనులు చేస్తున్న నిరుపేద కుటుంబాలకు బర్డ్స్ స్వచ్ఛంద సంస్థ వితరణ అందజేసింది. కుటుంబాలకు చెందిన బాలల భవిష్యత్తుకు దోహదపడేలా ఒక్కో కుటుంబానికి రూ 6వేలు వంతున 20 కుటుంబాలకు రూ 1,20వేల ఆర్ధిక సహాయాన్ని స్థానిక బాదురులపేట వార్డులో చెక్కులను పంపిణీచేసారు. బాల్యవివాహాలపై అవగాహన కల్పించారు.బాలల సంఘాలు ఏర్పాటుచేసి వాటిని బలోపేతం చేయడమే కాకుండా ఉచితంగా బాలలకు ట్యూషన్స్, నిర్వహించడం పేద విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు, మరియు ఆర్ధిక సహకారం అందించటం స్వచ్ఛబారత్ పై అవగాహన కల్పించటం పై కొనియాడారు. ఈ కార్యక్రమంలో పరిరక్షణ విభాగం సోషల్ వర్కర్ జనార్ధన్, , వార్డు పెద్దలు, చిన్నారావు, మురళి సంస్థ ప్రతినిధులు లక్ష్మి పాల్గొన్నారు.

సంక్షేమ ఆంగ్ల పాఠశాలలో టీచరుగా పనిచేసేందుకు ఆహ్వానం

జిల్లా ఎస్పీ జి.పాలరాజు

విజయనగరంక్రైం, మనంన్యూస్ : జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో కంటోన్మెంట్‌లో నడపబడుతున్న శార్వాణీ పోలీసు సంక్షేమ ఆంగ్ల పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయునిగా పని చేసేందుకు ఆసక్తిగల అభ్యర్థులకు 10 తేదీన మౌళిక పరీక్ష నిర్వహించనున్నట్లుగా జిల్లా ఎస్పీ జి.పాలరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు డిగ్రీ గాని పోస్టుగ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణులైన, ఆంగ్ల పరిజ్ఞానం కలిగి, ఆంగ్లంలో 7వ తరగతి వరకు విద్యార్థులకు పాఠాలను బోధించగలిగే నైపుణ్యం ఉండాలన్నారు. బిఈడి ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ప్రాధాన్యత కల్పించబడుతుందన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులకు జిల్లా పోలీసు కార్యాలయంలో జనవరి 10న ఉదయం 10.30 గంటలకు మౌళిక నిర్వహిస్తామన్నారు. కావున ఆసక్తి గల అభ్యర్థులు తమ విద్యార్హతలు తెలిపే ఒరిజినల్ ధృవత్రాలను, ఒక జత జెరాక్స్ కాపీలను తీసుకొని నేరుగా మౌళిక పరీక్షకు హాజరుకావచ్చునని జిల్లా ఎస్పీ జి.పాలరాజు ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనే విధంగా యువత తయారు కావాలి

చీపురుపలిల, మనం న్యూస్ : ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనే విధంగా యువత తయారు కావాలని యువజన సర్వీసుల శాఖ సహాయమేనేజర్ వివి.అప్పలనాయుడు అన్నారు. శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ,ఇండియన్ రెడ్ క్లాస్ యువజన సర్వీసులశాఖ అగ్నిమాపక దళం సంయుక్తంగా గత మూడు రోజులు నుండి శిక్షణ కార్యక్రమము యువత నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ప్రకృతి వైపరీత్యాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. జిల్లా యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వంలో ప్రభుత్వ యూత్ డిపార్టమెంట్ యువత గురించి మంచి కార్యక్రమాలు ప్రవేశ పెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ తాతారావు ఆశయయూత్ అసోషియేషన్ వ్యవస్థాపకులు రెడ్డి రమణ రెడ్‌క్రాస్ శిక్షకులు జిల్లా ఫీల్డ్ ఆఫీసర్ గౌరీ శంకర్, ఎన్ఎస్ఎస్‌పివో ఉమామహేశ్వరావు ,రామకృష్ణ కాలేజి విద్యార్థులు పాల్గొన్నారు.

పోలియో నిర్మూలనకు ప్రశాంతి నివేతన్ విద్యార్థుల సహాయం

అనకాపల్లి, మనం న్యూస్ : పోలియో వ్యాధి నిర్మూళనకు ప్రశాంతి నికేతన్ విద్యార్థులు సేకరించిన విరాళాలను శనివారం రోటరీ క్లబ్‌కు అందచేశారు. విద్యార్థులు సేకరించిన 34వేల రూపాయలను పాఠశాల కరస్పాడెంట్ దొడ్డి శ్రీనివాసరావు క్లబ్ అధ్యక్షుడు బుద్ద రమణాజీకి అందచేశారు. ఈ సందర్భంగా రమణాజీ మాట్లాడుతూ పోలియో నిర్మూళనకు స్కూలు విద్యార్థులు విరాళాలు సేకరించడం అభినందనీయమని అన్నారు. మానవాళికి ముప్పుగా పరిణమించిన ఇటువంటి మహమ్మారి వ్యాధి నిర్మూళనకు ప్రశాంతి నికేతన్ విద్యార్థుల వలే మిగిలిన వారు ఆదర్శంగా తీసుకుని ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమానిక సహకరించిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

''రుణమాఫీ కాని రైతులు దరఖాస్తు చేసుకోండి''

(జలుమూరు మనం ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీ పథకం ద్వారా అర్హులై లబ్ది పొందని రైతులు ఎఱీణ మాఫీ కోసం దరఖాస్తు చేసుకోవాలని రైతు సాధికార సంస్థ ప్రత్యేక అధికారి డాక్టర్ కె ఎస్ శోభన్ అన్నారు. శనివారం మండలం అల్లాడ గ్రామంలో గల ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ బ్రాంచ్ ను సందర్శించి రైతులు, బ్రాంచ్ మేనేజర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అల్లాడ బ్రాంచ్ కు సంబంధించి సుమారు 200 మంది రైతులకు రుణమాఫీ జరగలేదని అందిన ఫిర్యాదు మేరకు బ్యాంకు ను సందర్శించి వివరాలు సేకరించినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి విజయ భాస్కర రావు తెలిపారు. రుణమాఫీ జరగని రైతులు ఎవరైనా ఉంటే లోన్ అకౌంట్ నెంబర్, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, భూమి పాసుపుస్తకం జిరాక్స్ లతో వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు. ఆయనతోపాటు ఏవో వెంకటరమణ ఉన్నారు.

ప్రయోజనం లేని జన్మభూమి : మజ్జి శ్రీనివాసరావు

విజయనగరం, మనం న్యూస్ : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బొబ్బిలి జన్మభూమి సభ ద్వారా మరోసారి జిల్లా ప్రజలను మోసగించడమే కాకుండా ప్రజలకు ప్రయోజనం లేని జన్మభూమి కార్యక్రమాలకు ప్రజాధనం దుర్వినియోగం చేయడం దుర్మార్గమని జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చినశ్రీను) ఘూటుగా విమర్శించారు.శనివారం స్థానిక సత్య కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.చంద్రబాబునాయుడు తన నాలుగేళ్ళ పాలనలో ప్రజలకిచ్చిన వాగ్దానాలు గూర్చి ప్రస్తావించకుండా, బొబ్బిలి నియోజకవర్గానికి వరాలు ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. గతంలో జిల్లాకు ఆయన ప్రకటించిన హామీలు ఇప్పటికి అమలు కాలేదని ఇందులో ప్రభుత్వ కళాశాల ఒకటి అని అంటూ ప్రభుత్వ వైద్యకళాశాల ఎంతో అవసరముందని పేదలు, ఎస్సీ,ఎస్టీలు అధికంగా ఈ జిల్లాకు వైద్య కళావాల ఎంతో అవసరముందని శ్రీనివాసరావు పేర్కొన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానా శ్రయంతో జిల్లా రూపురేఖలు మారిపోతాయని ముఖ్యమంత్రి చెప్పడం చూస్తూంటే జిల్లాలో విమానాశ్రయం వచ్చేసిన భ్రమ కల్పిస్తున్నారని ఆయనఅంటూ విమానాశ్రయానికి శంఖుస్థాపన ఎప్పుడో తెలియని పరిస్థితి ఉందని ఆయన సందేహం వ్యక్తం చేసారు. గత నాలుగేళ్లుగా అధికారులు భూసేకరణతోనే కాలక్షేపం చేస్తున్నారని అన్నారు. జిల్లాలో గల పెండింగ్ ప్రాజెక్టులు పరిష్కారంకాని పైన అలాగే ప్రజా సమస్యలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పదేపదే ప్రస్తావిస్తుంటే జిల్లా పర్యటనకు వచ్చిన చంద్రబాబునాయుడు వాటిని ప్రస్తావించకుండా తోటపల్లి నుండి నీరిచ్చామని,నదులు అనుసంధానం చేస్తామనడం విచిత్రంగా ఉందని శ్రీనివాసరావు అన్నారు. 5వ విడత జరుగుతున్న జన్మభూమి సభలు నిలదీయడంతో దేశం నేతలు ప్రజలపై దాడులకు పూనుకొంటున్నారని డెంకాడ మండలం మోదవలస గ్రామదళితులు తమసమస్యలు ప్రస్తావిస్తే అధికార పార్టీ నేతలు దళితులను విచక్ష ణా రహితంగా కొట్టి గాయపర్చడాన్ని వైఎస్ఆర్. కాంగ్రాస్ పార్టీ దాడిని ఖండిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బండ్లశ్రీరాములునాయుడు, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అవనాపు విజయ్, మున్సిపల్ కన్సిలర్లు గాడు అప్పారావు, పిలకాదేవి, పిళ్లా పద్మావతి, గంటా చినతల్లి, పార్టీ నాయకులు ఎంఎల్ఎన్.రాజు,పతివాడ అప్పలనాయుడు, బంటుపల్లి వాసుదేవరావు,పతివాడ సత్యానారాయణ తదితరులు పాల్గొన్నారు.

11న భారీ ఎత్తున యూనిట్ల పంపిణీ

- జాయింట్ కలెక్టర్ లట్కర్

విజయనగరం, మనం న్యూస్ : ఐదో విడత జన్మభూమి కార్యక్రమం ముగింపు సందర్భంగా జనవరి 11న జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో పండగ వాతావరణంలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జాయింట్ కలెక్టర్ శ్రీకేష్ లట్కర్ బాలాజీ తెలిపారు. పలు ప్రభుత్వ శాఖలు,సంస్థలు ద్వారా లబ్దిదారులకు యూనిట్ల పంపిణీకి కూడా ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జన్మభూమిలో సేవలందించిన పలువురికి అవార్డులు అందజేయనున్నట్లు చెప్పారు. సాంస్కృతిక ప్రదర్శనలు,కూచిపూడి నృత్యాలు తదితర కార్యక్రమాలు కూడా అన్ని చోట్లా ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణ ,ఏర్పాట్లపై జిల్లా అధికారులతో జాయింట్ కలెక్టర్ శనివారం కలెక్టర్ కార్యాలయంలో సమీక్షించారు. బీసీ, ఎస్సీ, కాపు కార్పొరేషన్‌లతో పాటు మైనారిటీ కార్పొరేషన్ ,డిఆర్‌డిఎ సంస్థలు తమ పరిధిలోని పథకాలను సంబంధించిన లబ్దిదారులకు ఆ రోజున యూనిట్లు అందించే ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. 2016-17.2017-18 సంవత్సరాలకు సంబంధించి ఆయా శాఖల ద్వారా అందజేయాల్సిన యూనిట్లను ఈ కార్యక్రమంలో అందజేయాలన్నారు. ఈ సమావేవంలో జాయింట్ కలెక్టర్-2 కె.నాగేశ్వరరావు, డిఆర్వో ఆర్ఎస్.రాజ్‌కుమార్,సీపీవో విజయలక్ష్మీ, సాంఘిక సంక్షేమ శాఖ డిడి.సునీల్ రాజ్‌కుమార్,జిల్లా పరిషత్ సిఈవో టి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడాలి

నాతవరం, మనం న్యూస్:నాతవరం మండలంలో మన్యపురట్ల గ్రామంలో శనివారంనాడు జన్మభూమి మా ఊరు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎం.పి. పి. సింగంపల్లి సన్యాసి దేవుడు హాజరయ్యారు. ఎం.పి.పి.మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడావలసిన బాధ్యత ప్రజాప్రతినిధులుగా మాపైన అధికారులపైనా ఉందని ఆయన అన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులకు సంక్షేమ పథకాలు అందించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడటానికి జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అర్హులైన వారు ఈ జన్మభూమి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు.అనంతరం అర్హులైనవారికి స్కాలర్ షిప్‌లు,రేషన్ కార్డులు, సంక్రాంతికానుకలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి కష్ణకుమారి ,తాసిల్దార్ కనకారావు,ఆసుపత్రి అభివద్ధి అధికారి కాశపు అప్పారావు,గ్రామ సర్పంచ్ సూర్యరావు,ఎం.పి.టి.సి.లు, అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

12న నోటిఫికేషన్ విడుదల

18న ఎన్నిక జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్

విజయనగరం, మనం న్యూస్ : జిల్లాలో ఖాళీ అయిన బొబ్బిలి, సీతానగరం మండల ప్రజా పరిషత్ అధ్యక్ష పదవుల భర్తీ కోసం ఎన్నిక నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ తేదీలను వెల్లడించినట్లు జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ తెలిపారు. ఈ ఎంపీపీ పదువులు ఎన్నికలకు జనవరి 12న నోటికేషన్ జారీ చేస్తారని ,18న ఉదయం 11 గంటలకు ఎన్నిక నిర్వహిస్తారని వెల్లడించారు. ఎంపీపీ రాజీనామా కారణంగా సీతానగరం మండలాధ్యక్షుని మృతి కారణంగా బొబ్బిలి మండలాల్లో అధ్యక్ష పదవులు ఖాళీలు ఏర్పడ్డాయి.

స్పెషల్ చిల్డ్రన్స్ కు క్రీడా పోటీలు

ఉక్కునగరం, మనం న్యూస్: ఉక్కునగరం కల్యాన్ సి.కె.నాయుడు ఉక్కు స్టేడియం లో శనివారం స్పెషల్ చిల్డ్రన్స్ కు జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించబడ్డాయి. ఉక్కు డైరెక్టర్ (పర్సనల్) కిషోర్ చంద్ర దాస్ ముఖ్య అతిథిగా హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ సి.ఎస్.ఆర్ విభాగం ఆధ్వర్యంలో ఈ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. స్టీల్ ప్లాంట్ యాజమాన్యం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నదన్నారు. విజయనగరం, విశాఖపట్నం జిల్లాకు చెందిన 14 పాఠశాలల నుంచి 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్(హెచ్ ఆర్) ఆర్.వి.రావు డి.జి.ఎం(సి.ఎస్.ఆర్) జి.గాంధీ, ఉక్కు క్రీడా విభాగం అధికారి ఎం.ఎస్.కుమార్, సీ జనరల్ సెక్రటరీ కె.ఎస్.ఎస్.చంద్ర రావు, ఉక్కు గుర్తింపు యూనియన్ అధ్యక్షులు గంధం వెంకట్రావు, వి.ఎస్.పి ఎస్.సీ, ఎస్ టి సంఘ నాయకులు ఎం.అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వాకర్స్ క్లబ్ పుస్తకాల పంపిణీ

తుమ్మపాల (అనకాపల్లి), మనం న్యూస్ : మండలంలోని తుమ్మపాల జిల్లా పరిషత్ హైస్కూలులో చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం వాకర్స్ క్లబ్ వారు పుస్తకాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు బుద్ధ రామఅప్పారావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి విద్యార్థి దశ చాలా కీలకమైనదని అన్నారు. చక్కని ప్రణాళికలతో భవిష్యత్‌కు బాటలు వేసుకుంటే ఉన్నతస్థితికి చేరుకుంటారని అన్నారు. విద్యార్థులకు మంచి సహాయ సహకారాలు అందించేందుకు వాకర్స్ క్లబ్ ఎపుడూ సిద్ధంగా ఉంటుందని అన్నారు. విద్యార్థులకు మంచి ప్రోత్సాహాన్ని అందించాలని కోరారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎరుబండి సత్యనారాయణ, గౌరవ అధ్యక్షుడు పిళ్లే హరశ్రీనివాసరావు, కోశాధికారి బాబూరావు, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, హెచ్ ఎం శ్రీనివాసరావు, గ్రంథాలయ అధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన విహార ఆవాస విద్యాలయంలో 38వ వార్షికోత్సవం

భీమునిపట్నం, మనం న్యూస్: విజ్ఞాన విహార గుడిలోవలో 38 వ వార్షికోత్సవం సందర్భంగా కళా వైజ్ఞానిక ప్రదర్శనలు శనివారం ఘనంగా నిర్వహించారు. విజ్ఞాన విహార కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ ఎస్. సుబ్రహ్మణ్య శర్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కె.రాంజీ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. ప్రముఖ రచయిత్రి, పూసర్ల రామ హరిత మాట్లాడుతూ భారతీయ, సంస్కృ తి, విలువలు చాలా గొప్పవని వాటిని మనలో పెంపొందించుకొని జీవితాన్ని ఆదర్శంగా తీర్చుదిద్దుకోవాలని తెలియచేసారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కళా వైజ్ఞానిక ప్రదర్శనలో 7వ తరగతి నుండి 10 వ తరగతి వరకు 428 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని అద్భుత ప్రదర్శనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన విహార పూర్వ విద్యార్థి డాక్టర్ తీగెల భాస్కర్, సి.ఎ. ఓ.విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, న్యూ ఢిల్లీ , తదితరులు పాల్గొన్నారు.

ఆదివారం
7 | జనవరి
2018
www.manamnews.com



మనం మార్గం



సిండికేట్‌బ్యాంక్‌లో 500 పోస్టులు

జాబ్ పాయింట్

సిండికేట్‌బ్యాంక్‌లో 500 పోస్టులు

సిండికేట్ బ్యాంక్.. దేశవ్యాప్తంగా ఉన్న తన బ్రాంచ్‌ల్లో 500 ప్రొబేషనరీ ఆఫీసర్ (పీవో) పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది. ఎంపికైనవారికి బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ విభాగంలో ఏడాది పోస్ట్‌గ్రాడ్యుయేట్ డిప్లొమా కోర్సులో శిక్షణ ఇచ్చి జూనియర్ మేనేజ్‌మెంట్ గ్రేడ్/స్కేల్-1 హోదాల్లో పీవోగా నియామకం కల్పిస్తారు.

- **పోస్టు - ఖాళీలు:** పీవో - 500 (అన్‌రిజర్వ్‌డ్ - 252, ఓబీసీ - 135, ఎస్సీ - 75, ఎస్టీ - 38)
- **అర్హతలు:** కనీసం 60 శాతం మార్కులు/తత్సమాన గ్రేడ్‌తో ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత. ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగులకు 55 శాతం మార్కులు ఉంటే సరిపోతుంది.
- **వయసు:** 2017 అక్టోబర్ 1 నాటికి 20 -28 ఏళ్లలోపు ఉండాలి. రిజర్వేషన్ ఉన్న అభ్యర్థులకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
- **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ టెస్ట్, మౌఖిక పరీక్ష, బృంద చర్చ ఆధారంగా ఎంపిక ఉంటుంది.
- **పరీక్ష విధానం:** ఆన్‌లైన్‌లో నిర్వహించే పరీక్ష రెండు విధాలుగా ఉంటుంది. ఒకటి ఆబ్జెక్టివ్ టెస్ట్, మరొకటి డిస్క్రిప్టివ్ టెస్ట్. ఆబ్జెక్టివ్ టెస్ట్‌లో భాగంగా రీజనింగ్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, ఇంగ్లిష్ లాంగ్వేజ్, జనరల్ అవేర్‌నెస్ అనే నాలుగు సెక్షన్లు ఉంటాయి. ప్రతి సెక్షన్ నుంచి 50 ప్రశ్నల చొప్పున మొత్తం 200 మార్కులకు 200 ప్రశ్నలు ఇస్తారు. తప్పుగా గుర్తించిన ప్రశ్నలకు నెగెటివ్ మార్కులు కూడా ఉంటాయి. రెండు గంటల వ్యవధిలో పరీక్ష రాయాలి. డిస్క్రిప్టివ్ టెస్ట్‌లో భాగంగా ఇంగ్లిష్ లాంగ్వేజ్ నుంచి రెండు ప్రశ్నలు 50 మార్కులకు ఇస్తారు. దీన్ని అర్హత పరీక్షగా మాత్రమే పరిగణిస్తారు. దీనికి కేటాయించిన సమయం 30 నిమిషాలు. ఆబ్జెక్టివ్ టెస్ట్‌లో నిర్దేశిత మార్కులతో ఉత్తీర్ణులైనవారిని మౌఖిక పరీక్ష, బృంద చర్చకు ఎంపిక చేస్తారు. ఆబ్జెక్టివ్ టెస్ట్, మౌఖిక పరీక్ష, బృంద చర్చల్లో సాధించిన మార్కుల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది.
- **రెండు తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు:** చీరాల, చిత్తూరు, ఏలూరు, గుంటూరు, కడప, కాకినాడ, రాజమండ్రి, కర్నూలు, నెల్లూరు, ఒంగోలు, శ్రీకాకుళం, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, విజయనగరం, హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.
- **దరఖాస్తు రుసుం:** ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగులకు రూ.100, మిగిలిన అభ్యర్థులకు రూ.600
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేదీ:** జనవరి 17, 2018
- **వెబ్‌సైట్:** **www.syndicatebank.in**



టీఎస్ ట్రాన్స్‌కోలో 1604 పోస్టులు

ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ (టీఎస్ ట్రాన్స్‌కో) 1604 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టులు - ఖాళీలు:** జూనియర్ లైన్‌మ్యాన్ (జేఎల్‌ఎం) - 1100, సబ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్) -174, అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) - 330 (ఎలక్ట్రికల్-250, సివిల్ - 49, టెలికాం - 31)
- **వేతన శ్రేణి:** జేఎల్‌ఎం - రూ.15,585-రూ.25,200; సబ్ ఇంజనీర్/ఎలక్ట్రికల్ - రూ.20,535-రూ.41,155; ఏఈ-రూ.41,155-రూ.63,600.
- **అర్హతలు:** **జేఎల్‌ఎం:** పదో తరగతి/తత్సమానంతోపాటు ఎలక్ట్రికల్/వైర్‌మ్యాన్ ట్రేడ్‌లో ఐటీఐ లేదా ఎలక్ట్రికల్ ట్రేడ్‌లో రెండేళ్ల ఇంటర్మీడియెట్ ఒకేషనల్ కోర్స్ ఉత్తీర్ణత.
- **సబ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్):** ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ/డిప్లొమా/తత్సమానం
- **ఏఈ:** సంబంధిత విభాగాలను బట్టి ఎలక్ట్రికల్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్/సివిల్/టెలికమ్యూనికేషన్/ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్‌లో బ్యాచిలర్ డిగ్రీ/ఏఎంఐఈ ఎగ్జామినేషన్‌లో సెక్షన్ 'ఎ', సెక్షన్ 'బి' ఉత్తీర్ణత లేదా తత్సమానం.
- **వయసు:** జేఎల్‌ఎంకు 18-35 ఏళ్లలోపు; సబ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్), ఏఈ పోస్టులకు 18-44 ఏళ్లలోపు ఉండాలి. రిజర్వేషన్ కేటగిరీ అభ్యర్థులకు నిబంధనల మేరకు గరిష్ట వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
- **ఎంపిక:** రాత పరీక్ష ఆధారంగా ఉంటుంది. జేఎల్‌ఎం, సబ్ ఇంజనీర్ పోస్టులకు 80 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. ప్రశ్నపత్రంలో రెండు సెక్షన్లు ఎ, బి ఉంటాయి. సెక్షన్ 'ఎ'లో 65 ప్రశ్నలు ఇస్తారు, ఇందులో జేఎల్‌ఎంకు ఐటీఐ, సబ్ ఇంజనీర్‌కు డిప్లొమా ట్రేడ్ నుంచి ప్రశ్నలు ఉంటాయి. సెక్షన్ -బిలో జనరల్ అవేర్‌నెస్ అండ్ న్యూమరికల్ ఎబిలిటీ రెండు పోస్టులకూ ఉమ్మడిగా ఉంటుంది. ఇందులో 15 ప్రశ్నలు ఇస్తారు. ప్రతి సరైన సమాధానానికి 1 మార్కు ఉంటుంది. పరీక్ష వ్యవధి రెండు గంటలు.
- ఏఈ పోస్టులకు రాతపరీక్ష 100 మార్కులకు ఆబ్జెక్టివ్ విధానంలో మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలతో నిర్వహిస్తారు. ఇందులోనూ రెండు సెక్షన్లు ఉంటాయి. సెక్షన్ 'ఎ'లో సంబంధిత విభాగం నుంచి 80 ప్రశ్నలు, సెక్షన్-బిలో జనరల్ అవేర్‌నెస్ అండ్ న్యూమరికల్ ఎబిలిటీ నుంచి 20 ప్రశ్నలు ఇస్తారు. ప్రతి సరైన సమాధానానికి ఒక మార్కు ఉంటుంది. పరీక్ష వ్యవధి రెండు గంటలు.
- **గమనిక:** జేఎల్‌ఎం పోస్టుల అభ్యర్థులకు పోల్/టవర్ క్లైంబింగ్ నిర్వహిస్తారు. ఇందులో ఉత్తీర్ణులైతేనే ఉద్యోగానికి ఎంపిక చేస్తారు.
- **దరఖాస్తు రుసుం:** రూ.220 (అప్లికేషన్ ప్రాసెసింగ్ ఫీజు రూ.100 + ఎగ్జామినేషన్ ఫీజు - రూ.120); ఎస్సీ/ఎస్టీ/బీసీ/దివ్యాంగులకు ఎగ్జామినేషన్ ఫీజు లేదు.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **జేఎల్‌ఎం పోస్టులకు ఫీజు చెల్లించడానికి, దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ:** జనవరి 20, 2018
- **సబ్ ఇంజనీర్ పోస్టులకు ఫీజు చెల్లించడానికి, దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ:** ఫిబ్రవరి 5, 2018
- **ఏఈ పోస్టులకు ఫీజు చెల్లించడానికి, దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ:** ఫిబ్రవరి 16, 2018
- **వెబ్‌సైట్:** **tstransco.cgg.gov.in**

ఎయిమ్స్‌లో సీనియర్ రీసెర్చ్ ఫెలో

ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్).. సీనియర్ రీసెర్చ్ ఫెలో పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

- **పోస్టు:** సీనియర్ రీసెర్చ్ ఫెలో (ఎస్ఆర్‌ఎఫ్)
- **వ్యవధి:** నవంబర్ 2020 వరకు
- **వేతనం:**
  నెలకు 28,000తోపాటు 24 శాతం హెచ్‌ఆర్‌ఏ
- **అర్హత:** ఎంఎస్సీ (లైఫ్ సైన్సెస్), నెట్/గేట్ ఉత్తీర్ణతతోపాటు రెండేళ్ల పరిశోధన అనుభవం. మాలిక్యులర్ బయాలజీ, మైక్రోరరీ ఆర్ఎన్ఏ ప్రొఫైలింగ్ తదితర అంశాల్లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది.
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ:** జనవరి 17, 2018
- **వెబ్‌సైట్:** **www.aiims.edu**

సీఐఎస్ఎఫ్‌లో 118 పోస్టులు

సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) .. స్పోర్ట్స్ కోటాలో 118 పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

పోస్టులు - ఖాళీలు - అర్హతలు

1. **అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎగ్జిక్యూటివ్):** 31 పోస్టులు
- **అర్హత:** బ్యాచిలర్ డిగ్రీ
- **వయోపరిమితి:** 20-25 ఏళ్లు మించరాదు. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు మినహాయింపు ఉంటుంది.
- **శారీరక ప్రమాణాలు:** పురుష అభ్యర్థులు ఎత్తు 170 సెం.మీ, ఛాతీ - 80-85, మహిళలు 157 సెం.మీ ఎత్తు ఉండాలి.

2. **హెడ్ కానిస్టేబుల్ (జనరల్ డ్యూటీ):** 87 పోస్టులు
- **అర్హత:** 10+2 ఉత్తీర్ణత లేదా తత్సమానం.
- **వయోపరిమితి:** 23 ఏళ్లు మించరాదు. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు మినహాయింపు ఉంటుంది.
- **శారీరక ప్రమాణాలు:** పురుష అభ్యర్థులు ఎత్తు 167 సెం.మీ, ఛాతీ - 81-86, మహిళలు 153 సెం.మీ ఎత్తు ఉండాలి.
- **వైద్య ప్రమాణాలు:** రెండు పోస్టులకు అభ్యర్థులు ఎలాంటి దృష్టి దోషం లేకుండా ఉండాలి.

విభాగాలు - ఖాళీలు

1. **అథ్లెటిక్స్ (మెన్):** 10 పోస్టులు
2. **అథ్లెటిక్స్ (ఉమెన్):** 10 పోస్టులు
3. **బాక్సింగ్ (మెన్):** 4 పోస్టులు
4. **బాక్సింగ్ (ఉమెన్):** 5 పోస్టులు
5. **బాస్కెట్‌బాల్ (మెన్):** 10 పోస్టులు
6. **ఫుట్‌బాల్ (మెన్):** 10 పోస్టులు
7. **జిమ్నాస్టిక్స్ (మెన్):** 3 పోస్టులు
8. **హాకీ (మెన్):** 6 పోస్టులు
9. **జూడో (మెన్):** 5 పోస్టులు
10. **జూడో (ఉమెన్):** 5 పోస్టులు
11. **షూటింగ్ (మెన్):** 10 పోస్టులు
12. **షూటింగ్ (ఉమెన్):** 6 పోస్టులు
13. **స్విమ్మింగ్ (మెన్):** 8 పోస్టులు
14. **వాలీబాల్ (మెన్):** 10 పోస్టులు
15. **రెజ్లింగ్ (మెన్):** 6 పోస్టులు
16. **వెయిట్ లిఫ్టింగ్ (మెన్):** 5 పోస్టులు
17. **వెయిట్‌లిఫ్టింగ్ (ఉమెన్):** 5 పోస్టులు

- **ఎంపిక:** సంబంధిత క్రీడా ఈవెంట్‌లో ట్రైల్ టెస్ట్, ప్రొఫిషియెన్సీ టెస్ట్, ఫైనల్ సెలెక్షన్, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా ఎంపిక ఉంటుంది.
- **దరఖాస్తు రుసుం:** రూ.100. ఎస్సీ, ఎస్టీలకు, ఎక్స్‌సర్వీస్‌మెన్ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంటుంది.
- **దరఖాస్తు విధానం:** నిర్దేశిత విధానంలో పూర్తి చేసిన దరఖాస్తులను, సర్టిఫికెట్లను నోటిఫికేషన్‌లో సూచించిన చిరునామాలకు పంపాలి.
- **దరఖాస్తులకు చివరి తేదీ:** జనవరి 25, 2018
- **వెబ్‌సైట్:** **http://www.davp.nic.in/**

యూపీఎస్సీలో వివిధ పోస్టులు

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ).. కాంట్రాక్ట్, తాత్కాలిక పద్ధతిలో అసిస్టెంట్ లీగల్ అడ్వైజర్, అసిస్టెంట్ డైరెక్టర్, డిప్యూటీ డైరెక్టర్, అసోసియేట్ ప్రొఫెసర్ (టెక్నికల్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

పోస్టులు - ఖాళీలు:

1. **అసిస్టెంట్ లీగల్ అడ్వైజర్:** 4 పోస్టులు
2. **అసిస్టెంట్ డైరెక్టర్:** 3 పోస్టులు
3. **డిప్యూటీ డైరెక్టర్:** 1 పోస్టు
4. **అసోసియేట్ ప్రొఫెసర్ (టెక్నికల్):** 1 పోస్టు

- **వయోపరిమితి:** అసిస్టెంట్ లీగల్ అడ్వైజర్‌కు 40 ఏళ్లు, అసిస్టెంట్ డైరెక్టర్ పోస్టులకు 35 ఏళ్లు, డిప్యూటీ డైరెక్టర్‌కు 43 ఏళ్లు, అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులకు 55 ఏళ్లు మించరాదు.
- **అర్హతలు:** అసిస్టెంట్ లీగల్ అడ్వైజర్‌కు గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి లా డిగ్రీలో ఉత్తీర్ణులై ఉండాలి లేదా తత్సమానం. అసిస్టెంట్ డైరెక్టర్ పోస్టులకు డిగ్రీలో హిందీ ఒక సబ్జెక్టుగా లేదా హిందీ మీడియంలో చదివుండాలి. హిందీ స్టెనోగ్రఫీలో ఏడాది డిప్లొమా చేసి ఉండాలి. డిప్యూటీ డైరెక్టర్ పోస్టుకు బీటెక్ లేదా బీఈ ఉత్తీర్ణత లేదా తత్సమానం. అసోసియేట్ ప్రొఫెసర్ (టెక్నికల్) పోస్టుకు బీఈ/బీటెక్‌తోపాటు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్‌లో ఎంటెక్ ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులై ఉండాలి.
- **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా
- **దరఖాస్తు రుసుం:** రూ.25 ఎస్‌బీఐ బ్రాంచ్‌లో క్రెడిట్ కార్డ్/డెబిట్ కార్డ్/ఆన్‌లైన్ విధానం/నగదు చెల్లించాలి. ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగులు/మహిళలకు ఫీజు మినహాయింపు ఉంటుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేది:** జనవరి 11, 2018
- **వెబ్‌సైట్:** www.upsc.gov.in

ఎన్ఐటీ - పాట్నాలో టీచింగ్ పోస్టులు


నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ) - పాట్నా.. టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- అసిస్టెంట్ ప్రొఫెసర్/అసోసియేట్ ప్రొఫెసర్/ప్రొఫెసర్
- **మొత్తం ఖాళీలు:** 122
- **ఖాళీలున్న విభాగాలు:** సివిల్ ఇంజనీరింగ్/కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్/ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీరింగ్/ఆర్కిటెక్చర్.
- **అర్హత:** సంబంధిత విభాగంలో పీహెచ్‌డీతోపాటు పరిశోధన, బోధన రంగంలో అనుభవం ఉండాలి.

వేతన శ్రేణి:

- **అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్):** రూ.15,600- రూ.39,100, గ్రేడ్ పే- 6000
- **అసిస్టెంట్ ప్రొఫెసర్:** రూ.15,600-రూ.39,100, గ్రేడ్ పే- 8000
- **అసోసియేట్ ప్రొఫెసర్:** రూ.37,400-రూ.67,000, గ్రేడ్ పే-9500
- **ప్రొఫెసర్:** రూ.37,400-రూ.67,000, గ్రేడ్ పే-10500
- **ప్రొఫెసర్ (హెచ్ఏజీ):** రూ.67,000 - రూ.79,000
- ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు హార్డ్ కాపీకి ఇతర ధ్రువపత్రాల జత చేసి ద డైరెక్టర్, ఎన్ఐటీ పాట్నా, అశోక్ రాజపాత్, పాట్నా-800005కు స్పీడ్/రిజిస్టర్డ్ పోస్టులో పంపాలి.
- **దరఖాస్తు రుసుం:** రూ.600, ఎస్సీ, ఎస్టీలకు రూ.300
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేది:** జనవరి 22, 2018
- **హార్డ్ కాపీలను పంపడానికి చివరి తేది:** జనవరి 31, 2018
- **వెబ్‌సైట్:** www.nitp.ac.in

నిమ్‌హాన్స్‌లో డ్యూటీ మెడికల్ ఆఫీసర్లు



నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరో సైన్సెస్.. డ్యూటీ మెడికల్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

- **డ్యూటీ మెడికల్ ఆఫీసర్లు:** 4
- **అర్హత:** ఎంబీబీఎస్ ఉత్తీర్ణత.
- **వయోపరిమితి:** 40 ఏళ్లు మించరాదు.
- **వేతన శ్రేణి:** నెలకు 60,000
- ఫీజు: ఎస్సీ, ఎస్టీలకు రూ.250, ఇతరులకు 500
- **దరఖాస్తు విధానం:** నిర్దేశిత విధానంలో పూర్తిచేసిన దరఖాస్తును, సర్టిఫికెట్లను 'ది రిజిస్ట్రార్, ఎన్ఐఎంహెచ్ఏఎన్ఎస్, పీబీనెంబర్ 2900, హోసూర్ రోడ్, బెంగళూరు-560029, ఇండియా' కు పంపాలి. ■ **దరఖాస్తులకు చివరి తేది:** జనవరి 20, 2018
- **వెబ్‌సైట్:** www.nimhans.ac.in

ఎస్‌బీఐలో 50 స్పెషలిస్ట్ ఆఫీసర్ పోస్టులు


స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ).. 50 స్పెషలిస్ట్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- డిప్యూటీ మేనేజర్/మేనేజర్ (ఇంటర్నల్ ఆడిట్)
- **అర్హత:** సీఏ/సీఐఎస్ఏ ఉత్తీర్ణత. ఏదైనా బ్యాంకులో కనీసం రెండేళ్ల పని అనుభవంతోపాటు కంప్యూటర్ నైపుణ్యాలు ఉండాలి.
- **వయసు:** 35 ఏళ్లకు మించకూడదు.
- **ఎంపిక:** రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక ఉంటుంది.
- **రాత పరీక్ష తేది:** ఫిబ్రవరి 25, 2018
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తు ఫీజు:** 600
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేది:** జనవరి 28, 2017
- **వెబ్‌సైట్:** www.sbi.co.in

ఈసీజీసీలో 32 పీవో పోస్టులు

ఎక్స్‌పోర్ట్ క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీజీసీ) ప్రొబేషనరీ ఆఫీసర్ (పీవో) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **ప్రొబేషనరీ ఆఫీసర్ (పీవో)**
- **మొత్తం పోస్టులు:** 32
- **విభాగాల వారీ ఖాళీలు:** అకౌంట్స్-5, లీగల్-5, కంపెనీ సెక్రటరీ 1, యాక్చుయరీ-2, ఐటీ-2, ఎకనామిక్స్-2, కామర్స్-3, జనరలిస్ట్- 12.
- **అర్హత:** బీఈ/బీటెక్/ఎంసీఏ/ఎంఏ/సీఏ/ఐసీడబ్ల్యూఏ/ఏసీఎస్/ఎల్ఎల్‌బీ/ఎల్ఎల్ఎం ఉత్తీర్ణత.
- **వయసు:** 30 ఏళ్లకు మించకూడదు. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు, దివ్యాంగులకు పదేళ్లు సడలింపు ఉంటుంది.
- **వేతన శ్రేణి:** రూ.32,795 - రూ.55335
- **ఎంపిక:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక ఉంటుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా ఎంపిక ఉంటుంది.
- **దరఖాస్తు ఫీజు:** రూ.600
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేది:** జనవరి 15, 2018
- **ఆన్‌లైన్ పరీక్ష:** ఫిబ్రవరి 2018
- **వెబ్‌సైట్:** www.ecgc.in



ఎన్ఐటీ సూరత్‌లో టీచింగ్ పోస్టులు

సర్దార్ వల్లబాయ్‌పటేల్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ) - సూరత్.. టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టులు:** 19
- **విభాగాలు:** మెకానికల్ ఇంజనీరింగ్/కంప్యూటర్ ఇంజనీరింగ్/ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్/కెమికల్ ఇంజనీరింగ్/ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్/అప్లైడ్ ఫిజిక్స్/అప్లైడ్ మ్యాథమెటిక్స్ అండ్ హ్యూమానిటీస్.
- **అర్హత:** సంబంధిత విభాగంలో పీహెచ్‌డీతోపాటు పరిశోధన, బోధన రంగంలో అనుభవం ఉండాలి.
- ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
- **దరఖాస్తు విధానం:** వెబ్‌సైట్ నుంచి దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకుని పూర్తిచేసి దానికి ఇతర సర్టిఫికెట్ల నకళ్లను జత చేసి 'ద రిజిస్ట్రార్, సర్దార్ వల్లబాయ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సూరత్-395007, గుజరాత్'కు పంపాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** ఫిబ్రవరి 16, 2018
- **వెబ్‌సైట్:** http://www.svnit.ac.in/

శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీలో 125 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు

తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ వివిధ విభాగాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

అసిస్టెంట్ ప్రొఫెసర్

- మొత్తం పోస్టుల సంఖ్య: 125
- **అర్హత:** పీజీ, పీహెచ్‌డీపాటు నెట్/స్లెట్/సెట్‌లో ఉత్తీర్ణులై ఉండాలి.
- ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. తర్వాత ప్రింటవుట్ తీసుకుని ఇతర ధ్రువపత్రాలు జత చేసి 'రిజిస్ట్రార్, శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ, తిరుపతి-517502' కు పంపాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** ఫిబ్రవరి 2, 2018
- **వెబ్‌సైట్:** https://www.svuniversity.edu.in/

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టులు

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్.. గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

గెస్ట్ ఫ్యాకల్టీ - 07


- **అర్హత:** ఎంబీఏ/పీహెచ్‌డీతోపాటు సంబంధిత రంగంలో పదేళ్ల అనుభవం ఉండాలి. ■ **ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా
- **దరఖాస్తు విధానం:** పూర్తి వివరాలతో కూడిన సీవీకి ఇతర ధ్రువపత్రాలు జత చేసి పోస్టులో 'స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, డాక్టర్ సీఆర్ రావు రోడ్, సెంట్రల్ యూనివర్సిటీ పోస్ట్, హైదరాబాద్-500046'కు పంపాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** జనవరి 15, 2018
- **వెబ్‌సైట్:** https://www.uohyd.ac.in/

శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్స్

అనంతపురంలోని శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ వివిధ విభాగాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

అసిస్టెంట్ ప్రొఫెసర్

- **విభాగాలు:** ఆంధ్ర భారతి (తెలుగు) - 3, కామర్స్ -2, ఎకనామిక్స్ -7, ఇంగ్లిష్ -కంపేరిటివ్ లిటరేచర్-4, హిస్టరీ-2, లా-2, లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్-2, మేనేజ్ మెంట్-1, పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ -7, రూరల్ డెవలప్‌మెంట్ అండ్ సోషల్ వర్క్ -5, సోషియాలజీ - 4, బయోకెమిస్ట్రీ - 2, బోటనీ- 3, కెమిస్ట్రీ-2, కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ - 1, జాగ్రఫీ - 3, ఇన్‌స్ట్రుమెంటేషన్ అండ్ యూఎస్ఐసీ - 5, మ్యాథమెటిక్స్ - 6, మైక్రోబయాలజీ -4, ఫార్మసీ - 1, ఫిజిక్స్-1, పాలిమర్ సైన్స్ అండ్ టెక్నాలజీ - 5, స్టాటిస్టిక్స్-3, జువాలజీ-3, సివిల్ ఇంజనీరింగ్ -1, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్-1, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ -1, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్-1, మెకానికల్ ఇంజనీరింగ్-1
- **అర్హత:** సంబంధిత సబ్జెక్టులో పీజీతోపాటు పీహెచ్‌డీ నెట్/స్లెట్/సెట్‌లో ఉత్తీర్ణత.
- **ఎంపిక:** ఆన్‌లైన్ స్క్రీనింగ్ పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు, హార్డ్ కాపీకి ఇతర ధ్రువపత్రాలు జత చేసి పోస్టులో 'ద రిజిస్ట్రార్, శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ, అనంతపురం-515003'కు పంపాలి.
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేది:** జనవరి 26, 2018
- **హార్డ్ కాపీలను పంపడానికి చివరి తేది:** జనవరి 31, 2018
- **వెబ్‌సైట్:** www.skuniversity.ac.in



అర్హులైన వారందరికీ పింఛన్లు

రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం, మనం న్యూస్ : అర్హులైన వారందరికి పింఛన్లుతోబాటు అన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అందజేయనున్నట్లు రాష్ట్రంలోని అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయనున్నట్లు రాష్ట్రమానవవనరులు, విద్యాశాఖమంత్రి గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. విశాఖ ఉత్తర నియోజకవర్గం, నాలుగవ జోన్‌కు చెందిన 35,36,37 వార్డులకు చెందిన జన్మభూమి మావూరు కార్యక్రమాన్ని డి.ఎల్.బి గ్రౌండ్స్‌లో శనివారం ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యల పరిష్కారానికి జన్మభూమి మావూరు కార్యక్రమం దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. అసంబద్ధమైన రాష్ట్ర విభజన నవ్యాంధ్రప్రదేశ్ నడ్డి విరించిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని 24,500 కోట్ల రూపాయలతో రైతు ఋణమాఫీ చేసినట్లు వివరించారు. నగరంలో ఎన్నాళ్ళు గానో పెండింగ్‌లో నున్న 51 వేలమందికి పట్టాలను పంపిణీ చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదేనని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిసంక్షేమాలకు సమాన ప్రాధాన్యతనిస్తోందని అభివర్ణించారు. రాష్ట్రంలో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు అందని కుటుంబాన్ని చూపగలరా అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపడుతున్న వివిధ ఆరోగ్య పథకాలు ఉన్నప్పటికి అనారోగ్యంతో బాధపడుతున్న 25 మందికి ఇటీవల 35 లక్షల ఆర్ధిక సహాయాన్ని ప్రకటించిన చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమానికి అధ్యక్షతవహించిన ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు పి.విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ ప్రధానమంత్రిచంద్రన్నబీమాలో రూ.15 చెల్లించి నమోదు చేసుకొంటే ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.5 లక్షలు పరిహారం, సహజమరణం, శాశ్వత వైకల్యం సంభవిస్తే రూ.2 లక్షలు పరిహారం లభిస్తుందని పేర్కొన్నారు. జన్‌ధన్ కార్యక్రమం పేదలు ఖాతా నిర్వహిస్తే రూ.5 లక్షలు అందజేస్తారని వెల్లడించారు. విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు కె.హరిబాబు మాట్లాడుతూ ఎన్.టి.ఆర్ ఆరోగ్య రక్ష, ఐఐటి అభివృద్ధి, రూ.80 కోట్లతో పోర్ట్ రోడ్ అభివృద్ధి, ఐ.ఐ.యం, పెట్రోలియం యూనివర్శిటితో బాటు అనేక సంస్దలు విశాఖకు వచ్చాయని వెల్లడించారు. అదేవిధంగా రూ.20 వేల కోట్లతో హెచ్.పి.సి.ఎల్ అభివృద్ధి, ఎన్.ఏ.డి కొత్త రోడ్, ఫ్లైఓవర్ నిర్మాణానికి చేస్తున్న కృషి అభివృద్ధికి చిహ్నాలుగా అభివర్ణించారు. జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి 30 కుటుంబాలకు సాధికార మిత్రను యస్.హెచ్.జి లకు ఏర్పాటు చేసి వార్డు స్థాయి కార్యాచరణ రూపొందిస్తున్నట్లు వివరించారు. నియోజకవర్గానికి 2000 పింఛన్లు కేటాయించారు. అన్ని రకాల ఋణాలను జనవరి 11వ తేదీన లబ్దిదారులకు పంపిణీ నిమిత్తం చర్యలు తీసుకొంటున్నట్లు వివరించారు. జివియంసిలోని 200 స్లమ్స్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకొంటున్నట్లు వివరించారు. ప్రతి గృహానికి పదివేలరూపాయలు ఆదాయం వచ్చేలా కార్యాచరణ రూపొందించి అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా గృహనిర్మాణం కోసం 11వ తేదీన దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. హరిత విశాఖకోసం చెట్లను నాటడం, గ్రీన్‌బెల్ట్ రూపొందించడం, స్వచ్ఛవిశాఖకోసం తడిపొడి చెత్తను రెండు డబ్బాలలో వేసి స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంక్‌ను మెరుగుపరచాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు.

మహా యజ్ఞాన్ని విజయవంతం చేద్దాం

- మెగా అభిమానులకు పిలుపు
- శ్రీచక్రపురంలో మెగా అభిమానులతో విస్త త స్థాయి సమావేశం
- అఖిలభారత చిరంజీవి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు స్వామినాయుడు



(మనం ప్రతినిధి శ్రీకాకుళం) శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం కుంచాల కురమయ్యపేటలోని శ్రీచక్రపుర పీఠంలో ఫిబ్రవరి 5 నుంచి నిర్వహించనున్న మహా యజ్ఞంలో మెగా స్టార్ చిరంజీవి అభిమానులంతా భాగస్వామ్యులై విజయవంతం చేయాలని అఖిల భారత చిరంజీవి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు రవణం స్వామినాయుడు పిలుపునిచ్చారు. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో ఉన్న మెగా అభిమానులు విరివిగా ఈ యజ్ఞంలో పాల్గొని జయప్రధం చేయాలన్నారు.కుంచాల కురమయ్యపేటలోని దేవి ఆశ్రమంలో రాష్ట్ర చిరంజీవి యువత ఉపాధ్యక్షుడు తైక్వాండో శ్రీను అధ్యక్షతన శనివారం నిర్వహించిన అఖిల భారత చిరంజీవి యువత విస్త త స్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సమావేశానికి దేశం నలుమూలల నుంచి వచ్చిన మెగా అభిమానులు హాజరయ్యారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న రవణం స్వామినాయుడుకి పీఠం సంప్రదాయ ప్రకారం వేదపండితులతో ఘనస్వాగతం పలికారు. దేవి ఆశ్రమంలో చేపడుతున్న కోటి శివలింగ బాణ మందిర నిర్మాణ వివరాలను ఆయన తెలియజేసారు. ఫిబ్రవరి నెలలో నిర్వహించనున్న మహా యజ్ఞం వివరాలను నిర్వాహకులు తెలిపారు. అనంతరం వారు ఆయా ప్రాంతాలలో సందర్శించి అక్కడ జరుగుతున్న యాగ ఏర్పాట్లను పరిశీలించారు.అక్కడ యాగం కోసం తయారవుతున్న దేవతామూర్తుల విగ్రహాలను తిలకించారు. అనంతరం రవణం స్వామినాయుడు మెగా అభిమానులను ఉద్దేశించి మాట్లాడుతూ అమ్మ సంకల్పం ఆదేశంతోనే ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం సాధ్యమవ ుతుందన్నారు .ఇటువంటి మహత్తర కార్యక్రమాలను నిర్వహించడం సామాన్యులకి సాధ్యం కాదన్నరు.శ్రీచక్రపుర పీఠాధిపతి తేజోమూర్తుల బాల భాస్కర శర్మ లోక కళ్యాణార్ధం చేపడుతున్న ఈ మహా యజ్ఞం జయప్రదం చేయడంలో మెగా అభిమానులు బాధ్యత వహించాలన్నారు. మెగా కుటుంబ సభ్యులు కూడా ఈ యజ్ఞానికి హాజరు కానున్న ద ష్ట్యా అభిమానులంతా కూడా దీనిని విజయ వంతం చేయాలన్నారు. ప్రపంచంలో తొలిసారిగా నిర్వహించే మహా యజ్ఞాన్ని వైభవంగా పూర్తి చేసేందుకు ప్రతి ఒక్క మెగా అభిమాని చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ జ్యోతిష్య పండితుడు సిద్ధాంతి ఎల్.లక్ష్మణరావుతో పాటు టి.వెంకటేశ్వరరావు, రాష్ట్ర చిరంజీవి యువత నాయకులు ఎ.వెంకటేశ్వరరావు ,రాంబాబు, కొండలరావు, మాధవ్, పీతల గోవింద్ లు పాల్గొన్నారు. అలాగే శ్రీకాకుళం జిల్లా చిరంజీవి యువత నాయకులు వైశ్యరాజు మోహన్ ,నరసింహం, పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం అధ్యక్షులు లక్ష్మణ్, కార్యదర్శి చల్లా శివప్రసాద్,అల్లు అర్జున్ యువత అధ్యక్షులు పి.నవీన్ సాయిదరమ్ తేజ యువత అధ్యక్షులు వంశీ కార్యదర్శి కిరణ్ ,రామ్ చరణ్ యువత అధ్యక్షులు గౌతమ్,కార్యదర్శి నాని,వరుణ్ తేజ యువత అధ్యక్షులు ఎన్.రవి తోపాటు పెద్ద ఎత్తున మెగా అభిమానులు పాల్గొన్నారు.



కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజు నేడు జిల్లాకు రాక

విజయనగరం, మనం న్యూస్ః కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి పి.అశోక్‌గజపతిరాజు ఆదివారం జిల్లాకు రానున్నారు. కేంద్రమంత్రి ఆదివారం సాయంత్రం 7.30 గంటలకు జిల్లా కేంద్రంలోని తన నివాసానికి చేరుకొని అధికార,అనధికారులను, ప్రజలను కలుస్తారని కార్యాలయ వర్గాలు తెలిపాయి. 8వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు గరివిడి మండలం వెదుళ్లవలసలో జరిగే జన్మభూమి మా వూరు గ్రామసభలో పాల్గొంటారు. 9వ తేదీ మధ్యాహ్నం 4.30 గంటలకు విజయనగరంలో బయలుదేరి విశాఖ మీదుగా ఢిల్లీ చేరుకుంటారు.

విద్యార్థులు స్వశక్తితో ముందుకు వెళ్లాలి : మంత్రి



అనకాపల్లి, మనం న్యూస్ : విద్యారన్థులు తమ స్వశక్తితో ముందుకు వెళ్లి ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని జిల్లామంత్రి అయ్యన్నపాత్రుడు అన్నారు. శనివారం డైట్ ఉత్సవ్ 2018 ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ముందుగా జ్యతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం విద్యార్థులను ఉద్దేశజంచి మాట్లాడారు. సివిల్, మెకానికల్, ఎలక్రానిక్స్ తదితర ట్రేడుల్లో పైపుణ్యం పొంది ఐటీ వైపు ఎందుకు మొగ్గు చూపుతున్నారో అర్ధం కావడం లేదని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చి బడ్జెట్‌లో అధికంగా నిధులు కేటాయిస్తున్నారని అన్నారు. ఈ ప్రాంగణంలో మెడికల్ కాలేజీని కూడా ఏర్పాటు చేయాలని కోరారు. మాజీమంత్రి దాడి వీరభద్రరావు మాట్లాడుతూ తమ విద్యాసంస్థలలో క్రమశిక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తామని అందుకే జిల్లాలో ఎక్కడా లేని విధంగా ఇక్కడ ఎక్కువ మంది విద్యార్థినీలు విద్యను అభ్యసిస్తున్నారని అన్నారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రి కాక ముందు కేవలం ధనిక వర్గానికి చెందిన వారు మాత్రమే ఉన్నత విద్యను అభ్యసించేవారని, ఎన్టీఆర్ అధికారంలోకి వచ్చాక ఆ పరిస్థితిని మార్చి వేసారని అన్నారు. ఎంసెట్‌నపు ప్రవేశపెట్టి పేద, మద్యతరగతివారికి ఉన్నత విద్యను అందించిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. అలాగే తాను, అయ్యన్నపాత్రుడు వంటి మద్యతరగతి వారు రాజకీయాలలో రాణించి మంత్రులుగా ఎదిగామంటే ఎన్టీఆర్ చలవేనని అన్నారు. అంతకు మందు సివల్ ఇంజనీరింగ్ ల్యాబ్‌ను మంత్రి అయ్యన్న, ట్రాన్స్‌పోర్టేషన్ ల్యాబ్‌ను ఎమ్మెల్యే పీలా గోవింద ప్రారంభించారు. కరస్పాండెంట్ దాడి రత్నాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అమరేంద్ర, డీన్ డాక్టర్ కె.రామారావు, డాక్టర్ ఆర్వీఎస్ లక్ష్మి, శాస్త్రవేత్త శ్రీనివాసరావుస్వామి, డాక్టర్ సీహెచ్ ప్రభాకరరావు, డాక్టర్ బీవీ రామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.